





నిజాంసాగర్ ప్రాజెక్టుపై సందడి చేస్తున్న పర్యాటకులు

నిజాంసాగర్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): ఐదు రోజుల పాటు నిరాటంకంగా వచ్చే వరద నీటిని నేరుగా 16 వరద గేట్లను ఎత్తి 25 టీఎంసీల నీటిని మంజీరా నదిలోకి వదిలేశారు. ఐదు రోజుల పాటు ప్రాజెక్టు రహదారులు గార్డెన్ చెట్టు గుట్టలు సందర్శకులతో కిటకిట లాడాయి. ఆదివారం సందర్శకులు తండోపతండాలుగా వచ్చి సందే సందడి చేశారు. నిజాంసాగర్ ప్రాజెక్టు నిండుకుండలా ఉండడంతో నీటిని ఆస్వాదిస్తూ కేరింతలు వేస్తూ సెల్ఫీలు దిగుతూ ఆనందంలో మునిగిపోయారు. నిజాంసాగర్ ప్రాజెక్టు రహదారులన్నీ దాదాపు రెండు కిలో మీటర్ల వరకు కాలినడకన సందర్శకులు నిజాంసాగర్ చేరుకుంటున్నారు. రెండు కిలోమీటర్ల దూరాన పోలీసులు వాహనాలను ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేయించడంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దారి వెంటనే సందర్శకులు వారి దగ్గర పైకి వచ్చి నిండు జలాలను ఆస్వాదిస్తూ ఉన్నారు. నిజాంసాగర్ పరిసర ప్రాంతంలోని గోల్‌బంగ్లా విఘ్నేశ్వర ఆలయం గుల్గస్తి గార్డెన్ సందర్శకులతో కిటకిటలాడాయి. ఉభయ జిల్లాల నుంచే కాకుండా హైదరాబాద్, మెదక్, సంగారెడ్డి, కర్ణాటక, మహారాష్ట్రలోని బీదర్, లాతూర్, దెగ్లూరు పట్టణాల నుంచి వచ్చిన సందర్శకులు సందడి చేస్తూ ఆనం దంలో మునిగిపోయారు. నిజాంసాగర్ ప్రాజెక్టు మంజీరా నది వెంట 5400 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యాన్ని నిల్వ చేసేందుకు శనివారం మధ్యాహ్నం నుంచి గేట్లను మూసివేశారు. నిజాంసాగర్ పూర్తి నీటిమట్టం 1405 అడుగుల గాను 1404.03 అడుగులు నీటి సామర్థ్యం నిల్వ ఉంది. ఈ ప్రాజెక్టు 17.802 టీఎంసీలకు 16.82 టీఎంసీల నీటి నిలువ ఉంది. మరో ఒక టీఎంసీ నీరు నిల్వ చేస్తే పూర్తి నీటి సామర్థ్యానికి చేరుకుంటుందని రాజకీయ నిర్వహణ అధికారి సాకేత్ తెలిపారు. ఎగువ ప్రాంతంలో వర్షాలు కురిస్తే మంజీరా వెంట వరద నీరు వచ్చినట్లయితే వారి దగ్గర అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయ వ్యక్తం చేశారు. నిజాంసాగర్ ప్రాజెక్టు ఎట్టకేలకు నిండడంతో వర్షాకాలం యాసంగిలో పుష్కలంగా పంటలు పండించుకోవచ్చునని రైతులు దీమా వ్యక్తం చేస్తున్నారు.



గార్డెన్‌లో పర్యాటకులు

రైతన్నకేది ధీమా?

నీట మునిగిన పంటలు

- భరోసా ఇవ్వని ఫసల్ బీమా పథకం
- ఆరేళ్లు అమలులో లేని పంటల బీమా
- ప్రతీఏటా ప్రకృతి వైపరిత్యాలతో దెబ్బతింటున్న పంటలు
- భారీ వర్షాలు, చీడపీడలతో వేలాది ఎకరాల్లో పంటలకు నష్టం
- తీవ్రంగా నష్టపోతున్న రైతన్నలు
- పంటల సాగులో అప్పుల పాలవుతున్న వైనం
- ఇటీవల భారీ వర్షాలు, వరదలకు వేల ఎకరాల్లో పంటలకు నష్టం
- నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలంటున్న బాధిత రైతులు

కామారెడ్డి, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): దేశానికి అన్నం పెట్టే రైతన్నకు భరోసా లేకుండా పోతోంది. పంటల సాగు సమయంలో ప్రకృతి వైపరిత్యాలకు రైతన్న తీవ్రంగా నష్టపోతుండగా, ఆరుగాలం పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించక అప్పుల పాలవుతున్నారు. ప్రకృతి వైపరిత్యాలకు దెబ్బతిన్న పంటలకు రైతులను ఆదుకునేందుకు ఫసల్ బీమా పథకం, పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించేందుకు పలు పథకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్నప్పటికీ అన్నదాతలకు మాత్రం ఎలాంటి ప్రయోజనాలు చేకూరడం లేదు. ఈ పథకాలకు ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో అమలు చేయక పోవడంతో రైతులు నష్టపోతున్నారు. దీంతో భారీ వర్షాలు, వరదలకు, చీడపీడల వల్ల పంటలు దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోతూ అప్పుల పాలవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల వేల ఎకరాల్లో వివిధ పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలంటూ బాధిత రైతులు దీనంగా ప్రభుత్వం వైపు చూస్తున్నారు.

పంటలకు బీమా కల్పించడమే ఫసల్ బీమా పథకం

ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంటలు భారీ వర్షాలు, అకాల వర్షాలు, ఈదురు గాలులు, వడగండ్లు, కరువు కాటకాలకు గురై దెబ్బతినడంతో రైతులు కోలుకోలేకపోతున్నారు. ప్రకృతి వైపరిత్యాల నుంచి పంటలకు రక్షణ కల్పించేందుకు పీఎంఎఫ్‌బీవై పథకానికి కేంద్ర ప్రభుత్వం స్వీకారం చుట్టింది. సాధారణంగా బ్యాంకుల నుంచి పంట రుణాలు పొందిన రైతులకు పంట బీమా ప్రీమియం ఖాతాల నుంచి మినహాయించుకుంటారు. ఈ బీమా పథకంలో పంట నష్టం చెల్లింపునకు సామూహికంగా పరిగణలోకి తీసుకుంటూ వస్తున్నారు. దీంతో అతి వృష్టి, అనావృష్టి, అకాల వర్షం, వడగండ్లు, కరువుతో పంట నష్టపోయిన పరిహారం అందక రైతులు అప్పుల ఊబిలో కూరకపోతున్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వం బీమా నిబంధనలు సడలించి గతంలో ఫసల్ బీమా యోజన పథకం ప్రవేశపెట్టింది. ఈ పథకంలో బ్యాంకుల్లో రుణాలు పొందిన రైతులతో పాటు పొందని రైతులకు అవకాశం కల్పించేవారు. పంట రుణాలు పొందిన రైతులకు బీమా తప్పని సరి. రుణాలు పొందిన వారు ప్రీమియం చెల్లించి బీమా చేయించుకోవాల్సి ఉంటుంది. ఎకరం చొప్పున ప్రీమియం చెల్లించడం ద్వారా పైరు నాటు వేసినప్పటి నుంచి కోత కోసే వరకు పంట నష్టానికి బీమా కంపెనీలు బాధ్యత వహిస్తుంటాయి.

2128 ఎకరాల్లో నీటి మునిగిన పంటలు

జిల్లాలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలు, వరదలు పంటలను ముంచెత్తాయి. పంట పొలాల్లో భారీగా వరద చేరడంతో వేల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. క్షేత్రస్థాయిలో వ్యవసాయశాఖ అధికారులు పరిశీలించగా జిల్లా వ్యాప్తంగా 2,128 ఎకరాల్లో పంటలు నీట మునిగినట్లు గుర్తించారు. ఇందులో ఎక్కువగా వరి, సోయాబీన్ పంటలకు నష్టం వాటిల్లింది. ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలో వరి 1442 ఎకరాల్లో నీట మునుగగా, మొక్కజొన్న 13 ఎకరాల్లో, సోయాబీన్ 3 ఎకరాలలో నష్టం వాటిల్లింది. బాన్సువాడ డివిజన్ పరిధిలో సోయాబీన్ 1,067 ఎకరాలు, మొక్కజొన్న 70 ఎకరాలు, పత్తి 50 ఎకరాలలో పెసర్లు 15 ఎకరాలలో దెబ్బతింది. కామారెడ్డి డివిజన్ పరిధిలో వరి 8 ఎకరాలలో వరద నీటిలో మునిగినట్లు అధికారులు గుర్తించారు.

ఆరేళ్లుగా అమలులో లేని బీమా పథకం

రైతుల పంటలకు భరోసా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం గతంలో ఫసల్ బీమా పథకాన్ని ప్రవేశపెట్టింది. ప్రకృతి వైపరిత్యాల సమయంలో దెబ్బతిన్న పంటలకు ఈ పథకం ద్వారా రైతులకు నష్ట పరిహారాన్ని చెల్లించేవారు. ఈ పథకంలో లోపాలున్నాయనే కారణంతో గత రాష్ట్ర ప్రభుత్వం నాలుగేళ్ల క్రితం నిలిపివేసింది. ప్రత్యామ్నాయంగా మరో పథకం ఏవి తీసుకురాలేదు. ప్రకృతి వైపరిత్యాలతో నాలుగేళ్లుగా నష్టపోతున్న రైతులు ఆర్థికంగా కుదేలవుతున్నారు. రైతులు ఏ కారణంతో చనిపోయినా రైతు బీమా అమలు చేస్తున్న ప్రభుత్వం పంట నష్టపోతే ఆర్థిక భరోసా మాత్రం ఇవ్వడం లేదు. అయితే రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడడంతో ఆ ప్రభుత్వం పంటల బీమాపై కసరత్తు చేస్తోంది. కేంద్రం అమలు చేస్తున్న ఫసల్ (మిగతా 8వ పేజీలో)

విద్యుత్‌షాక్‌తో కౌలు రైతు మృతి



మృతి చెందిన రాజిరెడ్డి


భిక్కనూరు, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని జంగంపల్లి ఆర్టీఏ చెక్‌పాయింట్ సమీపంలో విద్యుత్ షాక్‌తో ఒకరు మృతి చెందినట్లు ఎస్సై ఆంజనేయులు ఆదివారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి మండలంలోని నర్సన్నపల్లి గ్రామానికి చెందిన చిదుర రాజిరెడ్డి(45) గత కొంతకాలంగా జంగంపల్లి శివారులో ఆశిరెడ్డికి చెందిన భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. మధ్యాహ్నం అతను ట్రాక్టర్‌తో దుక్కి దున్నే సమయంలో విద్యుత్ స్తంభం నుంచి బోరుమోటారుకు వచ్చే వైరు ట్రాక్టర్ సైలెన్సర్‌కు తగిలింది. దీంతో ఆ వైర్లను పక్కకు తీసే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఆసుపత్రికి తరలించారు.



పుస్తకావిష్కరణ చేస్తున్న సీఎం, మంత్రులు, టీపీసీసీ అధ్యక్షుడు

షబ్బీర్‌అలీ రాజకీయ జీవన ప్రస్థానం పుస్తక ఆవిష్కరణ

కామారెడ్డి టౌన్, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ 45 సంవత్సరాల రాజకీయ జీవన ప్రస్థానం పుస్తక ఆవిష్కరణను ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్, జిల్లా కాంగ్రెస్, ఉమ్మడి రాష్ట్రంలో రెండు సార్లు నిర్వహించిన మంత్రి పదవులు, శాసనమండలి ప్రతిపక్షనేత, ప్రస్తుత ప్రభుత్వ సలహాదారుడి ప్రయాణం వరకు రాజకీయ ప్రస్థానంను ఈ పుస్తకంలో వివరించారు. తెలుగురాష్ట్రాల్లో ఎందరో ఉద్ధండులైన సీఎంల పాలనలో పార్టీలో పని చేయడం, వారి పనితీరును పరిశీలించి తగిన సలహాలు, సూచనలు ఇవ్వడంతో పాటు కాంగ్రెస్ పార్టీలో మంచి గుర్తింపు ఉన్న నాయకుడిగా ఆయన పని తీరుపై సీఎం ప్రశంసల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రులు తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న విఠల్‌రెడ్డి

భారతీయ కిసాన్‌సంఘ్ శిక్షణ తరగతులు

రాజంపేట, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): భారతీయ కిసాన్ సంఘ్ మండల శిక్షణ తరగతులను ఆదివారం మండలంలోని బస్వన్నపల్లి రెడ్డి సంఘంలో నిర్వహించినట్లు మండల అధ్యక్షుడు మర్రి గోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా అధ్యక్షుడు పైడి విఠల్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ కమిటీల సమావేశాలు వారం వారం తప్పకుండా జరపాలని, గ్రామ కమిటీలో సమస్యలన్నీ పరిష్కారమయ్యే విధంగా కార్యకర్తలు చైతన్యవంతులు కావాలని తెలిపారు. మన హక్కులు విధులు తెలుసుకొని సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి భారతీయ కిసాన్‌సంఘ్ జెండా నీడలో చేయి చేయి కలుపుదాం సేవ చేయడానికి కలుద్దాం అనే నినాదాంతో ముందుకు వెళ్లాలన్నారు. రైతులందరూ సంఘటితం కావాలని పార్టీలు వేరైనా రైతులంతా ఒకటేనని పార్టీలకు అతీతంగా కులమత వర్గాలకు అతీతంగా రైతు సమస్యల కోసం అన్ని గ్రామాల్లో ఎక్కడికక్కడ కార్యకర్తలు చైతన్యవంతులై పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శంకర్రావు, జిల్లా ఉపాధ్యక్షుడు సాయిరెడ్డి, జిల్లా విత్తన ప్రముఖ్ భైరవరెడ్డి, జిల్లా యువ ప్రముఖ్ మనోహర్‌రెడ్డి, మండల కార్యదర్శి కృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షులు, మండల కమిటీ మెంబర్లు, గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

డెంగీ.. భయం



- రోజురోజుకూ పెరుగుతున్న బాధితులు
- చిన్నారులు, వృద్ధులపై తీవ్ర ప్రభావం
- జీజీహెచ్‌లో అధికారిక లెక్కల ప్రకారం గత రెండు నెలల్లో 135కి పైగా కేసుల నమోదు

కామారెడ్డి టౌన్, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): జిల్లాపై డెంగి పంజా విసురుతోంది. నిత్యం దోమకాటు భారిన పడి ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు ప్రజలు క్యూ కడుతున్నారు. ఇప్పటికే ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో సీజనల్ వ్యాధులతో ప్రజలు కిక్కిరిసిపోతుంటే డెంగి, మలేరియా వ్యాధులతో నిత్యం పదుల సంఖ్యలో ఆసుపత్రుల్లో చేరుతున్నారు. జిల్లాలో జీజీహెచ్(గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిలో) చికిత్స పొందిన వారి సంఖ్య అధికారిక లెక్కల ప్రకారం రెండు నెలల్లోనే 135కు పైగా డెంగీ కేసులు నమోదు కావడం విస్మయానికి గురి చేస్తోంది. ఇక ప్రైవేట్ ఆసుపత్రులలో పొందుతున్న వారి సంఖ్య లెక్కేలేదు. ఏ ప్రైవేట్ ఆసుపత్రిలో చూసిన కనీసం 5 నుంచి 10 డెంగి కేసులతో చికిత్స పొందుతున్నారంటే ఎంతమేర ప్రభావం ఉందో అర్థం చేసుకోవచ్చు. జ్వరంతో బాధపడుతూ ఇటీవల చాలా మంది ఆసుపత్రులలో చేరుతుండడంతో జీజీహెచ్, బాన్సువాడ, ఎల్లారెడ్డి ఆసుపత్రులతో పాటు పలు సీహెచ్‌సీ, పీహెచ్‌సీలకు సైతం నిత్యం ఓపీ, ఐపీలతో ఆసుపత్రులు రద్దీ గా మారుతున్నాయి.

2 నెలల్లో 135కి పైగా డెంగి కేసుల నమోదు

జిల్లాలో గడిచిన 2 నెలల్లో జీజీహెచ్‌లో 135కి పైగా డెంగీ బారిన పడి జీజీహెచ్‌లో చికిత్స పొందారు.ఇందులో జూలై నెలలో 81, ఆగస్టు నెలలో ఇప్పటి వరకు 54 కేసులకు పైగా నమోదయ్యాయంటే ఎంతమేర డెంగి విస్తరిస్తుందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా కామారెడ్డి డివిజన్ లోనే ఈ కేసుల సంఖ్య అధికంగా నమోదు అవుతున్నాయి. ఇందులోనూ జిల్లా కేంద్రంలో పదుల సంఖ్యలో కేసులు నమోదు కావడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. కామారెడ్డి మున్సిపల్‌లో వందలకొద్ది పారిశుధ్య సిబ్బంది ఉన్నా ఆయా వార్డు ల్లో వారు చేస్తున్న పనితీరులో నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని వివర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ రెండు నెలల కాలంలో దోమకాటు బాధితులు ఎక్కువగా నమోదవుతున్నారు. ఇక రాజంపేట మండలంలో 10 సంఖ్యలోనే డెంగీ కేసులు నమోదయ్యాయి. వీటితో పాటు వివిధ మండలాల తండాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కేసుల సంఖ్య పెరుగుతూ వస్తోంది.

పారిశుధ్య పనుల్లో తీవ్ర జాప్యం

వర్షాకాలంలో సీజనల్ రోగాలు ప్రజలను ప్రతీ ఏడాది ఇబ్బందులకు గురిచేస్తూనే ఉంటాయి. ప్రతీ ఏడాది మే, జూన్ నెలల్లో ప్రత్యేక కార్యాచరణ చేపట్టి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు పారిశుధ్య పనులను పకడ్బందీగా చేపట్టాల్సి ఉండగా చాలా చోట్ల నిర్లక్ష్యంగా పనులు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో దోమల వ్యాప్తి ఎక్కువై ప్రజలు డెంగీ భారిన పడాల్సి వస్తోంది. ప్రతీ గ్రామపంచాయతీ, మున్సిపల్‌లలో పారిశుధ్య పనుల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉన్నతాధికారులు హెచ్చరిస్తున్నా స్థానిక అధికారులు బేఖాతారు చేస్తూనే ఉన్నారు. మండలానికి ప్రత్యేకాధికారులు కేటాయించిన వారు తగిన సమయం కేటాయించకపోవడం, పలు గ్రామాల్లో కార్యదర్శులు విధులకు సరిగా హాజరుకాకపోవడంతో కింది స్థాయి సిబ్బంది పారిశుధ్య పనులలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి. ఇక మున్సిపల్‌లోనూ అదేపరిస్థితి నెలకొంటుంది. స్పెషల్ డ్రైవ్‌లు చేపడుతున్నామంటూ తూతూ మంత్రంగా పనులు చేస్తున్నారు. ఇటీవల కామారెడ్డి పాత పట్టణంలో పారిశుధ్య లోపంపై 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనానికి కలెక్టర్ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినా ఇప్పటికే పలు వార్డుల్లో వార్డు ఆఫీసర్‌ల పనితీరు మెరుగుపడలేదు. కలెక్టర్ పాత పట్టణంలోని మున్సిపల్ వార్డులు 3,4,5,18, 19,20,21,22,23,24,25,26,27,28,29,30,31,42-49 వార్డులను పరిశీలిస్తే పారిశుధ్య పనుల నిర్వహణ స్పష్టంగా కనిపిస్తోంది. ప్రతీ ఏటా ఈ ప్రాంతాల్లోనే అన్నిరకాల సీజనల్ వ్యాధులు నమోదవుతుండడం గమనార్హం. ఇంత జరుగుతున్నా కేవలం కొత్త పట్టణంలో మాత్రమే దృష్టిసారించి మురికివాడలపై మాత్రం దృష్టి సారించడం లేదనేది (మిగతా 8వ పేజీలో)

నిర్మాణంలో ఉన్న దుకాణానికి నిప్పు

సదాశివనగర్, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): సదాశివనగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేయబోయే నగల దుకాణానికి నిప్పంటించిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. బంజే చిన్న ప్రభులింగం తన ఇంటిలో నగల దుకాణం పెట్టడం కోసం షెడ్డు ఏర్పాటు చేసి ఫర్నిచర్ పనులు నిర్వహిస్తున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో లోపలికి వచ్చి కిరోసిన్ పోసి నిప్పంటించినట్లు పోలీసులు తెలిపారు. అదే సమయానికి లోపల పనులు నిర్వహిస్తున్న వ్యక్తులు మంటలు ఆర్పడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ మధ్యకాలంలో మార్వాడీ గో బ్యాక్ అంటూ ప్రదర్శన నిర్వహించడం ఈ ఘటనకు బలాన్ని చేకూర్చినట్లు పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అందరూ కలిసి మెలిసి వ్యాపారాలు నిర్వహించుకుంటున్న సమయంలో ఇలాంటి చిల్లర చేష్టలతో గ్రామాల్లో అశాంతి నెలకొని వ్యాపారుల మధ్య వివక్ష, తగాదాలు పెరిగిపోతాయని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు.

వదంతులను నమ్మవద్దు

జిల్లాలో ఎవరైనా నేరపూరిత చర్యలకు పాల్పడినా, అసత్య ప్రచారాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ రాజేష్‌చంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభులింగం ఇంటిలో గోల్డ్‌షాప్ కోసం షెడ్ వేసి ఫర్నిచర్ పనులు చేస్తున్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తి కొంత మంది కిరోసిన్ పోసి నిప్పంటించి పారిపోయారని వివరించారు.

గంజాయిని పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు

బాన్సువాడ రూరల్, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): బాన్సువాడ మండలంలోని సోమేశ్వర్ గ్రామ శివారులోని బీర్కూర్ చౌరస్తాలో శనివారం సాయంత్రం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, బాన్సువాడ ఎక్సైజ్ ఆధ్వర్యంలో మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి అర్జున్ బండారి అనే వ్యక్తి ఎండు గంజాయిని తీసుకవచ్చి విక్రయిస్తుండగా 300ల గ్రాముల గంజాయిని అతడి వద్ద పట్టుకున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సుందాల్ సింగ్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయిని సేవించినా.. విక్రయించినా వారి వివరాలను 87126 58988 నెంబర్‌కు సమాచారం అందించినట్లయితే వారిని పట్టుకుంటామన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. గంజాయిని ప్రభుత్వం పూర్తిగా నిషేధించిందన్నారు. నిందితుడి వద్ద నుంచి గంజాయితో పాటుగా ఫోన్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సీఐ దిలీప్, ఎస్సై శ్రావణ్, సిబ్బంది శ్రీకాంత్, శ్రీకాంత్‌రెడ్డి, నాగరాజు, విజయసాగర్, తదితరులు పాల్గొన్నారు.

సైకో టీచర్ సస్పెన్షన్

నందిపేట/భీమ్‌గల్, ఆగస్టు24 (ఆంధ్రజ్యోతి): నందిపేట మండలం కుద్వాన్‌పూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నా సైకో టీచర్ శంకర్‌ను సస్పెండ్ చేసినట్లు జిల్లా విద్యాధికారి అశోక్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల పాఠశాలలో రెండు, మూడవ తర గతి చదువుతున్న విద్యార్థుల చెవులు, కళ్లలో కారం కొట్టి చితక బాదడంతో గ్రామస్తులు ఆందోళన చేపట్టారు.దీనిపై విచారణ చేపట్టిన మండల విద్యాధి కారి అవధూత గంగాధర్ నివేదికను ఉన్నతాధి కారులకు నివేదించారు. నివే దికను పరిశీలించిన జిల్లా విద్యాధికారి అశోక్ ఉపాధ్యాయుడు శంకర్ ను సస్పెండ్ చేసినట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు. సస్పెండ్ అయిన శంకర్ మాయ పూర్‌లోని ప్రాథమిక పాఠశాలలో ఉపా ధ్యా యుడిగా పనిచే స్తున్నా ఆయన ఇటీవలే డిప్యూటేషన్‌పై కుద్వాన్‌పూర్ ప్రాథమిక పాఠశాలకు వెళ్లారు.నందిపేట్ మండలంలోని కుద్వాన్‌పూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులపై దాష్టికానికి పాల్పడిన ఉపా ధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షుడు రహ మాన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ ఎస్‌యుఐ నాయకులు నిశాంత్, సృజన్, ప్రవీణ్, ధనుష్ శశాంత్, రామ్ చరణ్, ఉన్నారు.

వేల్పూర్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

వేల్పూర్, ఆగస్టు24 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండల కేంద్రంలోని ప్రభు త్వ ఉన్నత పాఠశాలలో 2003-2004 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని జరుపుకు న్నారు. ఈ సందర్భంగా తరగతి గదులలో చూర్చొని ఆనాటి జ్ఞాపకాలను, చిలిపిచేష్టలను నెమరువేసుకున్నారు. 21 సంవత్సరాల సుదీర్ఘకాలం తర్వాత తామందరం ఒకరినొకరు కలుసుకోవడం ఆనందంగా ఉందంటు ఆత్మీ యతను పంచుకున్నారు. ప్రస్తుతం ఎవరెవరు ఏఏ స్థాయిలో స్థిరపడిన పరిస్థితులు, కుటుంబ వ్యవహారాలను ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అప్పటి విద్యనేర్పిన గురువులకు పాదాలు కడిగి సన్మానించారు. ఈ సందర్భంగా అందరు కలిసి సహపంక్తి భోజనం చేశారు.

అంకాపూర్‌లో రోజ్‌వుడ్ కట్టె గణపతి


రోజ్‌వుడ్ కట్టె గణపతి

ఆర్మూర్, ఆగస్టు24 (ఆం ధ్రజ్యోతి): ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రా మంలో హిందూ సేవా సమితి ఆధ్వ ర్యంలో ఈ సంవత్సరం వి నాయక చవితి నాడు రోజ్ వుడ్ కట్టెగణపతిని ప్రతిష్ఠిం చనున్నారు. పలువురు విశ్వ కర్మ చేతివృత్తుల కళాకారుల చే రోజ్‌వుడ్‌తో చెక్కబడిన వల్లభ గణప తిని ఈనెల 27వ తేదీన గణపతి నవ రా త్రి ఉత్సవంలో భాగంగా వేముల సత్తె మ్మ లచ్చగౌడ్ ఫంక్షన్ హాల్‌లో ప్రతిష్ఠించనున్నారు. 11 రోజుల పాటు ప్రతీ రోజు నిత్యపూజ గణపతిహోమం, అర్చన అభిషేకంతో పాటు కుంకుమా ర్చన, సామూహిక సత్యనారాయణ వ్రతం, పల్లకి సేవా అన్నదానం కార్యక్రమాలు నిర్వహించను న్నట్లు హిందూ సేవా సమితి అధ్యక్షుడు సల్లచిన్న బొర్రన్న, సమితి కార్యవర్గ సభ్యులు తెలిపారు. రోజ్‌వుడ్‌తో చేసిన ఆరు ఫీట్ల ఎత్తు కలిగిన వల్లభ గణపతిని మైసూర్ నుంచి తీసుకువచ్చినట్లు వారు తెలిపారు.

క్రైం సమాచారం

పోలీసులపై కమిషనర్‌కు ఫిర్యాదు


బాధితుడు సురేందర్‌గౌడ్

రెంజల్,ఆగస్టు24(ఆంధ్రజ్యోతి):మండలంలోని వీరన్నగుట్ట గ్రామానికి చెందిన సురేందర్ గౌడ్ అనే వ్యక్తి భార్యభర్తల గొడవ వి షయంలో అనవసరంగా తనను రెంజల్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించుకుని రెంజల్ ఎ స్ఐతో పాటు బోధన్ రూరల్ సీఐలు ఇష్టం వచ్చినట్లు బెల్టుతో కొట్టి బూతులు తిట్టారని బాధితుడుశనివారం పోలీస్ కమిషనర్ సా యి చైతన్యతో పాటు బోధన్ ఏసీపీ శ్రీనివా స్‌కుఫిర్యాదుచేశారు.తనకు న్యాయం చేయా లని పోలీస్ కమిషనర్‌ను ఆశ్రయించడం జ రిగిందన్నారు. భార్యభర్తల కలహాల్లో అనవసరంగా కేసులు నమోదు చేసి పోలీస్ స్టేషన్‌లో కొట్టడంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిం దని అనవసరంగా దాడి చేసిన పోలీసులపై చట్టరీత్యా చర్యలు తీసుకుని న్యాయం చేయాలని బాధితుడు కోరారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

కోటగిరి,ఆగస్టు24(ఆంధ్రజ్యోతి): పోతంగల్ మండలం జల్లాపల్లి ఫారం కు చెందిన షేక్ ముబిన్(30)అనే వ్యక్తి చేపలు పట్టేందుకు వెళ్లి విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందినట్లు కోటగిరి ఎస్ఐ సునీల్ తెలిపారు. ముబిన్ తన స్నేహితులతో కలిసి గ్రామ చెరువులో శనివారం చేపలు పట్టేందుకు వెళ్లాడు. కరెంట్ తీగలను ఉపయోగించి చేపలు పట్టే ప్రయత్నంలో ప్రమా దవశాత్తు కరెంట్ తీగ అతని ఎడమ చేతికి తగిలి విద్యుత్ షాక్‌కు గుర య్యాడు. స్నేహితుడు గమనించి అతనిని చికిత్స నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి భార్య ముస్కాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పంట పొలాల్లో మోటార్ల చోరీ

బోధన్,ఆగస్టు24(ఆంధ్రజ్యోతి): మండలంలోని సాలంపాడ్ గ్రామ శివా రులోని పంట పొలాల్లో రైతులకు సంబంధించిన మోటార్లను గుర్తు తెలి యని వ్యక్తులు దొంగలించినట్లు బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తె లిపారు. రైతుల ఫిర్యాదు మేరకు అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నామ న్నారు. త్వరలోనే మోటార్లు చోరీ చేసిన గుర్తు తెలియని దొంగలను పట్టు కుంటామని ఆయన రైతులకు హామీ ఇచ్చారు.

వేల్పూర్‌లో ఒకరి అదృశ్యం


సంతోష్ (ఫైల్)

వేల్పూర్, ఆగస్టు24 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండల కేంద్రంలో నివాసం ఉంటున్న వ్యవసాయ కూలీ కీసరి సంతోష్ (25) అనే వ్యక్తి అదృశ్యమైనట్లు ఎస్సై సంజీవ్ తెలిపారు. గతపది సంవత్సరాల క్రితం తాడ్వాయి నుంచి వేల్పూర్‌కు వలస వచ్చి వ్యవసాయ కూలీగా పనిచేసు కుంటు జీవనాన్ని కొనసాగిస్తున్న సంతోష్ ఈనెల 21న ఉదయం పొలం పని నిమిత్తం వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో వారి బంధువుల ఇళ్లలో వెతికిన ప్పటికి సంతోష్ ఆచూకి లభించలేదు. దీంతో అతడికి వరుసకు తమ్ముడైన నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

గ్రామాలకు బయలు దేరిన గణనాథులు

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు24 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ నుంచి ఆర్మూర్ చుట్టు పక్కల గ్రామాలకు ఆదివారం గ్రామాలకు గణనా థులు బయలుదేరినాయి. ఈనెల 27న వినాయక చవితి సందర్భంగా యూ త్ క్లబ్ సభ్యులు, కుల సంఘాలు, గ్రామాలలో గణనాధుల ప్రతిష్ఠాపన కొరకై ముందస్తుగా మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ నుండి ట్రాక్టర్ల ద్వారా తీసుకెళ్లి గ్రామ శివారులో ఉంచారు.

కూచిపూడి కళాకారిణికి సన్మానం

నిజామాబాద్ కల్చరల్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి):కళాకారిణి అనగాశ ర్మను బ్రాహ్మణ సంక్షేమ వేదిక ఘనంగా సన్మానించింది. ఆదివారం నగ రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంక్షేమ వేదిక ఇందూరు శాఖ అధ్య ర్యంలో బాలశ్రీనివాస్, కిషన్‌లు శాలువా, మెమెంటోలతో సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు యుగేందర్, రాజ్‌కుమార్ సుబేదార్, పాల్గొన్నారు.


రాంపూర్‌లో బియ్యం అందజేస్తున్న దృశ్యం


బయోమెట్రిక్ తీసుకుంటున్న దృశ్యం


కోటగిరిలో రేషన్ దుకాణం

ఐదు నెలలుగా ఎదురు చూపు

కోటగిరి,ఆగస్టు24(ఆంధ్రజ్యోతి): రేషన్ డీలర్లు ఐదు నెలలుగా కమీషన్ అందక అవస్థలు పడుతున్నారు. ప్ర భుత్వం నిర్ణయించినట్లు జూన్, జూలై, ఆగస్టు మూడు నెలల స్టాక్ సైతం సకాలంలో పంపిణీ చేశారు. ఈ మూడు నెలల కమీషన్‌తో పాటు ఏప్రిల్, మే నెలల క మీషన్ కూడా పెండింగ్‌లో ఉంది. ఇలా ఐదు నెలల క మీషన్ ప్రభుత్వం నుండి విడుదల కాకపోవడం వల్ల రే షన్ డీలర్లు పరేషాన్ అవుతున్నారు. జిల్లాలో వందలాది రేషన్ దుకాణాలు ఉండగా ప్రతి నెల 1వ తేది నుండి 15వ తేది వరకు రేషన్ షాపులు తెరిచి ఉంచి లబ్దిదారు లకు రేషన్ అందాల్సి ఉంది. ప్రభుత్వం క్వింటాకు రూ.140 కమీషన్ ఇవ్వాలి. అందుల్లోంచి రేషన్ డీలర్ బి య్యం బస్తాల దిగుమతి కింద హమాలీలకు క్వింటాకు రూ.17 చెల్లించాల్సి ఉంది. 15 రోజుల పాటు రేషన్ షాప్ లో పని చేసిన వర్కర్స్‌కు రోజుకు రూ.400 చెల్లించాల్సి ఉంది. రేషన్ షాప్ కిరాయి కింద రూ.2 వేల నుండి రూ.3వేల వరకు చెల్లించాల్సి ఉంది. ఐదు నెలలుగా కమీ షన్ జాప్యం కారణంగా రేషన్ షాప్ యాజమానులు తీ వ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రేషన్ షాపుల కిరా యిలతో పాటు వర్కర్, హమాలీలకు జేబు నుంచి చెల్లిం చి ఎదురు చూడాల్సి వస్తోందని మదన పడుతున్నారు.

● కష్టాలు ఎన్నో

రేషన్ దుకాణాలకు ఇల్లు కిరాయి ఇచ్చేందుకు ఎవరు ముందుకు రావడం లేదు. రేషన్ స్టాక్ భద్రపర్చితే పురు గులు వస్తాయని, పంది కొక్కులు, ఎలుకల బెడద ఉం టుందని భయపడుతున్నారు. దీంతో నేటికి కొన్ని పురాత న ఇళ్లలోనే రేషన్ షాపులు నడుస్తున్నాయి. కోటగిరి, పొ తంగల్ మండలాల్లో పలు రేషన్ షాపులు నేటికి రేకుల షెడ్డులోనే కొనసాగుతున్నాయి. వర్షాకాలాన్ని దృష్టిలో పె ట్టుకుని మూడు నెలల రేషన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణ యం మేరకు డీలర్లు మూడు నెలల స్టాక్‌ను ఐదు దఫా లుగా తెచ్చి అందించారు. స్టాక్ ఉన్న కాలంలో 15 రోజు ల పాటు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గం టల వరకు, సాయంత్రం 4గంటల నుండి రాత్రి 8గంట ల వరకు షాప్ తెరిచి ఉంచాల్సిందే. రేషన్ తీసుకునే స మయంలో మూడు దఫాలు వేలిముద్రలు వేయాలి.

● అప్పులు చేస్తున్న డీలర్లు

రేషన్ బియ్యాన్ని నిర్ణీత కాలంలో పంపిణీ చేసేందుకు డీలర్లు అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. బియ్యం పంపిణీ చేసిన తర్వాతే సివిల్ సప్లై శాఖ ద్వారా ప్రభు త్వం కమీషన్ డబ్బులు చెల్లిస్తుంది. బియ్యం రవాణా, ది గుమతి కోసం హమాలీలు, పంపిణీలో వర్కర్లు, దుకా ణం అద్దెలు, కరెంట్ బిల్లుల కోసం డీలర్లు అప్పులు చే స్తున్నారు. కమీషన్ రాగానే ఖర్చులు పోగా మిగత సొ మ్ముతో వారి కుటుంబాన్ని పోషించుకుంటారు. ఐదు నె లలుగా కమీషన్ రాకపోవడంతో కుటుంబ పోషణ ఇ బ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కమీష న్ చెల్లించాలని డీలర్లు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఐదు నెలలుగా అందని కమీషన్



ఐదు నెలలుగా కమీషన్ అందలేదు. ప్రతి నెల అందాల్సిన క మీషన్ ఐదు నెలలు అయిన రాకపోవడంతో కుటుంబాలు ఎలా గడుస్తాయి. క్వింటా రేషన్‌కు రూ.140 రావాల్సి ఉంది. ప్రభుత్వం ప్రతి నెల కమీషన్ అందజేయాలి. మా ఇబ్బందులను కూడా ప్ర భుత్వం పరిగణలోకి తీసుకోవాలి.

-సయ్యద్ ముస్తాక్, రేషన్ డీలర్, పోతంగల్

గౌరవ వేతనం ఇవ్వాలి



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే సమయంలో రేషన్ డీ లర్ల కష్టాలు తొలగించేందుకు రూ.5వేల గౌరవ వేతనంతో పాటు కమీషన్ రూ.300 ఇస్తామని చెప్పింది. రెండేళ్లు అయిన ప్రభు త్వం తమ సమస్యలను పట్టించుకోకపోవడం బాధకరం. నెలవా రి కమీషన్ రాకపోవడం వల్ల కుటుంబ పోషణ భారంగా మారు తోంది. ప్రభుత్వం ఇప్పటికైన డీలర్ల సమస్యను పరిష్కరించాలి.

- సాయాగౌడ్, రేషన్ డీలర్, పోతంగల్

షెడ్డు నిర్మాణ పనుల ప్రారంభం


పనులు ప్రారంభిస్తున్న పద్మశాలి సంఘ సభ్యులు

ఏర్గట్ల, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని శ్రీ శివ మార్కండేయ మందిరమంకు ఎస్‌డీఎఫ్ ద్వారా నిధులు మంజూరీ కాగా ఆదివారం పద్మశాలి సంఘం అధ్యక్షుడు కామని గణేష్, కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేసి పనులు ప్రారంబించారు. ఈసందర్భంగా పద్మశాలి సంఘ సభ్యులు మాట్లాడుతూ షెడ్డు నిర్మాణా నికి లక్ష రూపాలయ నిధులమంజూరీకి ఇప్పించిన బా ల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిముత్యాల సునీల్‌కు మార్ కు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నేల్ల శివకు మార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయ కులు గడ్డం జీవన్, పన్నాల నర్సారెడ్డి, ముస్కు మోహన్, మేకల సాయన్న, మునిమాణిక్యం అజయ్, మెరుగు సు రేష్, పద్మశాలీ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఉపకరణాల గుర్తింపు శిబిరాన్ని
సద్వినియోగం చేసుకోవాలి

సాలూర,ఆగస్టు24(ఆంధ్రజ్యోతి): దివ్యాంగుల సహాయ ఉపకరణాల గుర్తింపు శిబిరాన్ని నేడు సోమవారం నిర్వ హించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి రాజీ మం జూష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సాలూర మండలానికి చెందిన 0 నుంచి 18సంవత్సరాలు గల ది వ్యాంగ విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమం తె లంగాణ విద్యాశాఖ సమగ్ర శిక్ష, భారత కృత్రిమ అవయ వాలు తయారీ సంస్థ వారు సంయుక్తంగా నిర్వహించను న్నారు. బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జేసీ హైస్కూల్ నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఉదయం 9గంటలకు ప్రారంభం అవుతుంది. అలీమ్ కో ప్రతినిధు లు అవసరమైన పరికరాల పరీక్షలు నిర్వహించి అర్హులై న వారందరికీ ఉచితంగా పరికరాలు పంపిణీ చేస్తారు. క్రింద చూపినటువంటి గుర్తింపు కార్డులను తమతో తీ సుకురావలసి ఉంటుంది. ఆధార్ కార్డు, సదరం సర్టిఫికే ట్, యుడిఐడీ కార్డు, తెల్ల రేషన్ కార్డు, ఆదాయం సర్టిఫి కేట్, 4 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు వెంబడి ఉంచుకొని హా జరు కావాలసిందిగా పేర్కొన్నారు.

నవీపేట పద్మశాలి సంఘం
నూతన కార్యవర్గం ఎన్నిక

నవీపేట,ఆగస్టు24(ఆంధ్రజ్యోతి):నవీపేట పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎ న్నుకున్నారు.అధ్యక్షుడిగా గంగా కిషన్, ఉపాధ్యక్షుడిగా బీ మర్తిమోహన్, దాసరినర్సయ్యగోవింద్, దామోదర్, ప్రధా న కార్యదర్శిగా కస్తూరి రాజేందర్, కోశాధికారిగా గుము డాల రాజేందర్,ఆర్గనైజింగ్ కార్యదర్శిగా అల్లిగంగాధర్‌ల ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం సాయం త్రం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు స్థానిక భ క్త మార్కండేయ ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘసభ్యులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

జక్రాన్‌పల్లి,ఆగస్టు24(ఆంధ్రజ్యోతి):నిజామాబాద్ రూ రల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ఆదేశాల మేరకు మండ లంలోని జక్రాన్‌పల్లిలో ఆదివారం గ్రామానికి చెందిన 8 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. సుమారు 8 మంది లబ్ధిదారులకు కలిసి రూ. లక్ష 90వేలు సీఎంఆర్ఎఫ్ చె క్కులను లబ్ధిదారులకు కాంగ్రెస్‌పార్టీ నాయకులు అందజే శారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సొప్పరి వినోద్, అర్గుల్ సింగిల్ విండో చైర్మన్ ఆర్మూర్ గంగారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వసంత్‌రావు, మాజీ సర్పంచ్‌లు కాటి పల్లి నర్సారెడ్డి, బాలకిషన్, మాజీ ఎంపీటీసీ రూపాల గం గారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్, అక్బర్, జలం గాంధీ, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

లాలన వృద్ధాశ్రమంలో అన్నదానం

ఆర్మూర్, ఆగస్టు24 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మండలం అంకాపూర్‌లోని లాలన వృద్ధా శ్రమంలో ఆదివారం లయ న్స్‌క్లబ్ ఆఫ్ ఆర్మూర్ గ్రీన్ ఆధ్వర్యంలో లయన్స్‌క్లబ్ సభ్యు డు చేపూర్ గణేష్ పుట్టిన రోజు ను పురస్కరించుకొని వృ ద్ధులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆర్మూర్ గ్రీన్ అధ్యక్షుడు ఆకుల రాజు, కోశాధికారి గోపికృష్ణ, గంగాప్రకాష్, ఖారడ్ బాలాజీరావ్, దాచేపల్లి సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు

● సక్రమంగా సరఫరా కాని సాగునీరు


నవీపేట డీ50 ప్రధాన కాలువలో, ప్లాస్టిక్ వ్యర్థాలు


పేరుకుపోయిన చెత్తాచెదారం

నవీపేట,ఆగస్టు24(ఆంధ్రజ్యోతి):మండలకేంద్రంలోని డీ50 ప్రధాన కాలువలో ముళ్ల పొదలతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడంతో సాగునీరు సక్రమంగా సరఫ రా కావడంలేదు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయ తీ కార్యాలయం నుంచి బాసర రోడ్డు మూల మలుపు వ రకు ఉన్న డీ50 ప్రధాన కాలువకు ఇరువైపులా ముళ్ల పొదలు పెరిగిపోగా దీనికి తోడు స్థానిక టిఫిన్ సెంటర్ల నిర్వాహకులు, చికెన్‌దుకాణదారులు, ఇతర వ్యాపారులు తమ దుకాణాలలో ఉన్న వ్యర్థాలను తీసుకువచ్చి కాలువ లో పడేయడంతో కాలువ దుర్గంధంగా మారింది.దీనికి తోడుగతంలో గ్రామపంచాయతీ పాలకవర్గం సైతంగ్రా మంలో ఉన్నమురికి కాలువనుసైతం ప్రధానకాలువలో కలపడంతో పరిస్థితి మరింతదారుణంగా తయారైంది.ఇ టీవల వానాకాలం సీజన్‌కుసంబంధించి అలీసాగర్‌నీటిని విడుదల చేయగా విడుదలైనసాగునీరు కాలువలో సక్ర మంగా ప్రవహించడం లేదు.కాలువలోపిచ్చిమొక్కలు,ము ళ్లపొదలతో నిండిపోగా ఇతరవ్యర్థాలు సైతంతోడు కావ డంతో నీటిసరఫరాసక్రమంగా ఆయకట్టుకువెళ్లడంలేదు. ఈవిషయంలో అధికారులుస్పందించి కాలువలో పేరుకు పోయినవ్యర్థాలను తొలగించాలని రైతులు కోరుతున్నారు.

ఈఆర్‌సీపీ వైద్యానికి రూ. 2 లక్షల ఎల్‌వోసీ మంజూరు

వేల్పూర్ , ఆగస్టు24 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మడలం అంక్సాపూర్ గ్రామానికి చెందిన బుట్ట మల్లయ్యకు ఈఆర్‌సీపీ వైద్యానికి అయ్యే ఖర్చు రూ. 2 లక్షల ఎల్‌వో సీని కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబానికి అంద జేశారు. బాధితుడు మల్లయ్య అనారోగ్యంతో బాధపడతూ ఆసుపత్రికి వెళ్లగా అక్కడి వైద్యులు పరీక్షలు నిర్వహించి ఈఆర్‌సీపీ సెట్టింగ్ చేయాలని సూచించారు. ఈ విషయా న్ని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి సునీల్ కుమార్ దృష్టికి బాధిత కుటుంబ సభ్యులు తీసుకు వెళా రు. స్పందించిన సీఎంఆర్‌ఎఫ్ ఫండ్‌ను రూ. 2లక్షల ఎల్ వోసీని ఇప్పించారు. దీంతో సునీల్‌కుమార్‌కు బాధిత కు టుంబాలు కృతజ్ఞతలు తెలిపారు.

దోన్‌పాల్‌లో పోలీసుల కళాజాతా


దోన్‌పాల్ కళాజాతలో మాట్లాడుతున్న ఎస్సై రాము

మోర్తాడ్,ఆగస్టు24(ఆంధ్రజ్యోతి):మండలంలోనిదొన్ పాల్ గ్రామంలో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో కళా జాత నిర్వహించారు. ప్రజలకు నాటికలు పాటల రూపం లో సామాజిక అంశాలపై సందేశాలను అందించారు. గణ పతి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తుహెల్మెంట్ ధరించాలని రోడ్డు భద్రత నియమాలనుతప్పనిసరిగా పాటించాలని కళా బృ ందం సూచించింది.ఈకార్యక్రమంలో తాజామాజీ సర్పంచ్ దేవన్న,ముత్యాలరాములు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పవర్ డిప్లొమా ఇంజనీర్ అసోసియేషన్ ఎన్నిక

సుభాష్‌నగర్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి):తెలంగాణ పవర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యద ర్శులుగా రాజేందర్‌రెడ్డి, కాశీనాథ్‌లు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు.జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం సర్వసభ్య సమావేశం జరిగింది.ఎన్నికల అధికా రిగా ఎస్.నరేందర్, సహాయ ఎన్నికల అధికారిగా సంప త్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా కంపెనీ జనరల్ సెక్రెటరీ సుబ్రహ్మణ్యేశ్వర్‌రావు హాజ రయ్యారు. ఎన్నికలకు నామినేషన్లు రాకపోవడంతో ఏక గ్రీవ ఎన్నిక జరిగింది. అధ్యక్ష, కార్యదర్శులుగా రాజేందర్ రెడ్డి, కాశీనాథ్, ట్రెజరర్‌గా శ్రీనివాస్, మహిళా ప్రతినిధిగా సుమిత, ఆఫీస్ సెక్రెటరీగా మూర్తి, నిజామాబాద్ డివి జన్ సెక్రెటరీగా జి.శ్రీనివాస్, ట్రెజరర్‌గా భరత్, బోధన్ సెక్రెటరీగా కృష్ణ, ట్రెజరర్‌గా గిరిధర్, ఆర్మూర్ సెక్రెటరీగా గంగాధర్, ట్రెజరర్‌గా కాంతారావు, ఎంఆర్‌టీ డివిజన్ సెక్రెటరీగా శ్రీనివాస్, ట్రెజరర్‌గా జుబేర్‌లు ఎన్నికయ్యారు.

పెన్షన్ విద్రోహ దినాన్ని విజయవంతం చేయాలి


సమావేశానికి హాజరైన టీఎన్జీవోస్ నాయకులు

భీమ్‌గల్,ఆగస్టు24 (ఆంధ్రజ్యోతి):ఉద్యోగుల సమ స్యల పరిష్కారాన్ని సెప్టెంబరు 1న జిల్లాకేంద్రంలోని ఐడీ ఓసీ కార్యాలయం ముందు నిర్వహించే పెన్షన్ విద్రోహ దినా న్ని విజయవంతం చేయాలని టీఎన్జీవో జిల్లా అధ్య క్షుడు నాశెట్టి సుమన్ పిలుపునిచ్చారు.ఆదివారం ఆర్మూర్ పట్ట ణంలో ఆర్మూర్, భీమ్‌గల్ యూనిట్ల అధ్యక్షుడు ప్రవీ ణ్ రాజ్, సృజన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన స మా వేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సుమన్ మాట్లా డు తూ ఉద్యోగుల హక్కుల సాధనకై ప్రభుత్వంతో ఎప్పటి క ప్పుడు చర్చలు జరుపుతున్నాను ప్రభుత్వం వాటిని పరి ష్కరించడంలో పెడచెవిన పెడుతుందని కనుక ఇం దుకు నిరసనగా ఉద్యోగ జేఏసీల ఆధ్వర్యంలో జిల్లా కేం ద్రాలలో నిర్వహించే పెన్షన్ విద్రోహ దిన ఈ కార్యక్ర మా నికి ప్రతి ఉద్యోగులు హాజరై విజయవంతం చేయా లని ఈ సందర్భంగా తెలియజేశారు. ఉద్యోగుల హక్కుల సా. దన కొరకు బస్సుయాత్రగా సెప్టెంబర్ 11న జిల్లా కేం ద్రానికి విచ్చేయుచున్న జేఏసీ రాష్ట్ర నాయకులను ఆహ్వా నించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టీఎన్జీవో జిల్లా నాయకులు, నిజామా బాద్ అర్బన్, ఆర్మూర్ యూనిట్‌ల అధ్యక్షుడు జాకీర్ హు స్సేన్, శశికాంత్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

న్యాయాధికారికి సన్మానం

నవీపేట,ఆగస్టు24(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఆదివారం మెదక్ జూనియర్ సివిల్ న్యాయాధికారి సా యి ప్రభాకర్‌ను మండల మహేంద్ర సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర సంఘం జిల్లా అధ్యక్షులు దేవేందర్, మండల అధ్యక్షుడు సాయికుమార్, పలు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సబ్సిడీపై పరికరాల అందజేత

డొంకేశ్వర్ ఆగస్టు24 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ యాం త్రీకరణ పై ఉప మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకాన్ని యేషన్ 2025-26 పథకంలో భాగంగా రైతులకు రాయితీపై వ్యవ సాయ పనిముట్లు అందజేయడం జరుగుతుందని మం డల వ్యవసాయ శాఖ అధికారి మధుసుధన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, మ హిళా, చిన్న సన్నకారు(5 ఎకరాలలోపు ఉన్న) రైతులకు 50శాతం సబ్సిడీపై పనిముట్లు అందజేసినట్లు, పెద్దకారు రైతులకు 40 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని తెలి పారు.కావాల్సిన ధ్రువపత్రాలుఅప్లికేషన్‌ఫారం, పట్టా దార్ పాస్‌పుస్తకం,ఆధార్‌కార్డు, ట్రాక్టర్ ఆర్సీ, మండల వ్యవసా యశాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు. లబ్ధిదారు ల ఎంపిక తరువాత సంబందిత పరికరం సర ఫరా చేసే కంపెనీ పేరున డిడి తియ్యాల్సి వుంటు ందని పేర్కొన్నారు.

చిన్నాపూర్ అటవీ ప్రాంతంలో 30వేల సీడ్‌బాల్స్


సీడ్‌బాల్స్ చల్లుతున్న దృశ్యం

మాక్లూర్,ఆగస్టు24 (ఆంధ్రజ్యోతి): పర్యావ రణ పరిరక్షణ అడవి జంతువులకు ఆహారం కోసం ఆదివారం మండలంలోని చిన్నాపూర్ అడవి ప్రాంతంలో సిరివెన్నెల గ్రీన్ సొసైటీ ఆధ్వర్యంలో 30వేల సీడ్‌బల్స్‌ను చల్లడం జరి గింది. సితాఫలం, చింత, అల్లనేరేడు లాంటి పండ్ల విత్తనాలతో చేసిన సీడ్‌బాల్స్‌ను చల్లా రు. అడవి జంతువులకు అడవిలోనే ఆహారం ఉండాలంటే ప్రతీ ఒక్కరు విత్తన బంతులను అడవిలో చల్లాలన్నారు.ఈకార్యక్రమంలో సిరి వెన్నెల గ్రీన్ సొసైటీ వ్యవస్థాపకులు రావు ట్ల జనార్ధన్, ఫారెస్టు డిప్యూటీ బీట్‌ఆఫీసర్ శ్రీని వాస్‌తోపాటు రవి,కిషన్,శేఖర్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముప్కాల్,ఆగస్టు24(ఆంధ్రజ్యోతి):బా ల్కొండమండల కేంద్రంలోని 33 లెవన్ కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో గల కిసాన్ నగర్, బా ల్కొండలో సోమవారం ఉదయం 9 గం టల నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫ రాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ కిషన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలి పారు. సబ్ స్టేషన్ పరిధిలో కొత్త పవర్ ట్రా న్స్‌ఫార్మర్‌లను ఏర్పాటుచేయడంలో భా గం గా అంతరాయం ఉంటుందని విని యోగ దా రులురైతులు సహకరించాలని కోరారు.

ముప్కాల్‌లో అన్నదానం

ముప్కాల్, ఆగస్టు24 (ఆంధ్రజ్యోతి): ము ప్కాల్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రా మాలలో శ్రావణమాసం పూర్తయిన సంద ర్భంగా ఎడ్లపొలాల అమవాస్య అనంతరం అన్నదాన కార్యక్రమాలను గ్రామాభివృద్ధి కా ర్యక్రమాలు నిర్వహించారు. ఈ అన్నదాన కా ర్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్ర త్యేక పూజలు నిర్వహించారు.

ఘనంగా ప్రకాశ దివస్

నిజామాబాద్ కల్చరల్, ఆగస్టు 24 (ఆంధ్ర జ్యోతి):నగరంలోని గాజుల్‌పేట్‌లోగల గురు ద్వారాలో ఆదివారం ప్రకాశదివాస్ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.గురుద్వారాప్రబంధ కమిటీ ఆధ్వర్యంలో పూజారులు గురుగ్రంథీని పఠనం చేశారు.భక్తులుభజనలు,సంకీర్తన లు పాడిఉత్సవాన్ని జరిపారు.అనంతరంగురుద్వా రాప్రాంగణంలో అన్నదానం నిర్వహించారు.

ఆలయ పరిసరాల పరిశుభ్రత


పరిసరాలను శుభ్రపరుస్తున్న స్వచ్ఛంద సంస్థ సభ్యులు

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు24 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జర్నలిస్టు కాలనీలోని మహాత్మ స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో ఆదివారంహ ను మాన్ ఆలయంలో పరిసరప్రాంతాలను పరి శుభ్ర పరిచారు.ఈ కార్యక్రమంలోస్వచ్ఛం ద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకె శ్రీనివాస్, ఆలయ కమిటి సభ్యులు కొక్కెర భూమన్న, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు సుంకె నిశాంత్, ప్రశాంత్, రాజ్ కుమార్, గణేష్, మధుసుధన్, నరేందర్, బాశెట్టి గంగారాం పాల్గొన్నారు.

గన్యాతండాలో వైద్య శిబిరం


మాట్లాడుతున్న మాల్లారెడ్డి హాస్టల్ డాక్టర్ లక్ష్మీశైలజ

జక్రాన్‌పల్లి, ఆగస్టు24 (ఆంధ్రజ్యోతి): మం డలంలోని గన్యాతండా గ్రామంలో హైదరా బాద్ మల్లారెడ్డి ఆసుపత్రి, లక్ష్మీశైలజ ఆసు పత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రంగయ్య నాయక్, వినోద్, మాజీ ఎంపీపీలు షైదం రాజన్న గంగు, కుంచాల విమల రాజు, నాయకులు చింతం భూమన్న, అరుణ్, నడ్పిరాజన్న, పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి


మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు నరేందర్

కమ్మర్‌పల్లి,ఆగస్టు24 (ఆంధ్రజ్యోతి): తెలం గాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు తీవ్ర తరం అవుతున్న సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం పట్టనట్టు వ్యవహరిస్తుందని ప్రభుత్వం ఇప్పటికైన స్పందిస్తు విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్‌చేశారు.విద్యార్థుల ఫీజు రియీంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకా యి లు రూ.8కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నా యని నిధులు విడుదల చేయకపోవడం పట్ల ఇటువిద్యార్థులు అటుయాజమాన్యాలు ఇబ్బం ది పరిస్థితులను ఎదుర్కొంటున్నార న్నా రు. కార్యక్రమంలో జిల్లాఉపాధ్యక్షుడు ఎల్. అనిల్, కార్యదర్శి దుర్గాప్రసాద్, ఏరియా అధ్య క్షుడు నిఖిల్, కోశాధికారి రాజు, నాయకులు బాల కృష్ణ, రుచిత, వినయ్, వెంకట్, వివేక్, తదిత రులు పాల్గొన్నారు.

శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు పెరిగిన పర్యాటకుల తాకిడి


ప్రాజెక్టుపై సందడి చేస్తున్న పర్యాటకులు

మెండోర, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): ఉత్తర తెలంగాణ జిల్లాల వరప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు పర్యాటకుల తాకిడి పెరిగింది. ఈ సందర్భంగా ఆ దివారం సెలవు దినం కావడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చి ప్రాజెక్టు అందాలను తిలకించారు. ప్రాజెక్టు నిండు కుండల నిండడంతో ప్రాజెక్టు వరద గేట్ల ద్వారా నీటి విడుదల కొనసాగుతుండటంతో పర్యాటకులు రైతులు శ్రీరాంసాగర్ ప్రాజెక్టును సందర్శించి సంతోషం వ్యక్తం చేశారు. పర్యాటకులు ప్రాజెక్టు అందాలను సెల్ఫీలు దిగులూ చరవణిలో బందించారు. ప్రాజెక్టుపైకి వచ్చే పర్యాటకులకు కనీస వసతులు లేక పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

సిర్నాపల్లి అలుగుకు సందర్శకుల సందడి

ఇందల్వాయి మండలంలో ఉన్న సిర్నాపల్లి అలుగు వద్ద సందర్శకుల తాకిడి పెరిగింది. ఆదివారం కావడంతో నాందేడ్, హైదరాబాద్‌తో పాటు జిల్లా నలుమూలల నుంచి సందర్శకులు రావడంతో ఆ ప్రాంతమంతా కిక్కిరిసిపోయింది. ఉదయం నుంచే వాహనాల్లో సిర్నాపల్లికి చేరుకున్నారు. 15 రోజులుగా పూర్తి స్థాయిలో పారినా అలుగు ఆదివారం కొంతమేర తగ్గి సందర్శకులకు నిరాశ పరిచింది. అయినప్పటికీ సందర్శకుల తాకిడి మాత్రం తగ్గలేదు.

● (స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్)

ఫొటో న్యూస్



సిర్నాపల్లి అలుగు వద్ద స్నానమాచరిస్తున్న పర్యాటకులు

భక్తిశ్రద్ధలతో ప్రకాశ దివస్


భజనలు చేస్తున్న భక్తులు

నిజామాబాద్ కల్చరల్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): నగరంలోని గాజుల్‌పేట్‌లోగల గురుద్వారాలో ఆదివారం ప్రకాశ దివస్ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురుద్వారా ప్రబంధ కమిటీ ఆధ్వర్యంలో పూజారులు గురుగ్రంథ్‌ని పఠనం చేశారు. భక్తులు భజనలు, సంకీర్తనలు పాడి ఉత్సవాన్ని జరిపారు. అనంతరం గురుద్వారా ప్రాంగణంలో పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు.

టీయూలో ఇంజనీరింగ్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

డిచ్‌పల్లి, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 26, 28, 29 తేదీల్లో తెలంగాణ విశ్వ విద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో అర్హులైన అభ్యర్థులకు స్పాట్ అడ్మిషన్లు ని ర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.యాదగిరి తెలిపారు. ఇంజనీరింగ్ కళాశాలలో ఖాళీగా ఉన్న కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ (ఆర్టిఫిషియల్ ఇంటలీజెన్స్), కంప్యూటర్ సైన్స్ (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ), కంప్యూటర్ సైన్స్ (డాటా సైన్స్) కోర్సులలో విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లు పొందవచ్చని పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌ను సందర్శించాలని లేదా కళాశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని సూచించారు.

వేంపల్లి లిఫ్ట్‌ద్వారా నవాబు చెరువు నింపాలి

» బీఆర్ఎస్ జిల్లా రైతు నాయకుడు మిట్టపల్లి మహిపాల్


అంక్సాపూర్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా రైతు నాయకుడు మిట్టపల్లి మహిపాల్

వేల్పూర్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): వేంపల్లి లిఫ్టు ద్వారా వేల్పూర్ మండలం పడిగెల నవాబు లిఫ్టు చెరువును నింపాలని బీఆర్ఎస్ జిల్లా రైతు నాయకుడు మిట్టపల్లి మహిపాల్ ప్రభుత్వాన్ని, ఎస్సారెస్పీ అధికారులను కోరారు. ఆదివారం ఆయన అంక్సాపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. ఆగస్టు 7న లక్ష్మీ కెనాల్ ద్వారా వేంపల్లి లిఫ్టుకు నీటిని విడుదల చేయడం జరిగిందని కానీ ఇప్పటి వరకు వేంపల్లి లిఫ్టు ద్వారా నవాబు చెరువుకు నీటిని విడుదల చేయలేదన్నారు. వేల్పూర్, మోర్తాడ్, కమ్మర్‌పల్లి మండలాల్లో వర్షాభావం తగ్గడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోయాయన్నారు. దీంతో సాగుచేస్తున్న పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇప్పటికైనా ఎస్సారెస్పీ అధికారులు, కాంగ్రెస్ నాయకులు స్పందించి వేంపల్లి లిఫ్టు ద్వారా నవాబు చెరువును నింపి తద్వారా మండలంలోని సుమారు 18 చెరువులు నింపి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. చెరువులు నింపడం వల్ల గ్రౌండ్ వాటర్ పెరిగి బోరుబావుల నుంచి నీళ్ల వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అంక్సాపూర్ మాజీ సర్పంచ్ ఎడ్ల రాజేశ్వర్‌రెడ్డి, వేల్పూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సుంకెట పెద్ద మల్లారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కిరణ్ గంగయ్య, దేగాం తిరుపతి, తదితరులున్నారు.

పైసా వసూల్..

» ప్రతీ సర్టిఫికెట్ కోసం డబ్బుల డిమాండ్
» డబ్బులు ఆశించే అధికారులకు మీ సేవ నిర్వాహకులు స్థానిక నిర్వాహకులే మధ్యవర్తులు
» కుల ధ్రువీకరణ సర్టిఫికెట్‌కు రూ. 5వేలు
» రేషన్ కార్డు కావాలంటే రూ. 6వేలు
» ఇది ఆలూర్ రెవెన్యూ అధికారుల తీరు



ఆలూర్ తహసీల్దార్ కార్యాలయం

ఆలూర్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తాహసీల్దార్ ఆఫీస్ చాలా ప్రత్యేకంగా ఉంది. గతంలో నుంచి కూడా డబ్బు లు వసూలుకు కేరాఫ్ అడ్రస్ ఈ తాహసీల్దార్ కార్యాలయం. ఈ నూతన మండలానికి అధికారులు మారిన ఈ తాహసీల్దార్ కార్యాలయం పద్ధతి మార డం లేదు. వివరాల్లోకి వెళితే ఉన్నత విద్య అభ్యసించడానికి కులం ఆదా యం పరిస్థిఫికెట్ల కోసం తాహసీల్దార్ కార్యాలయానికి వచ్చే విద్యార్థులకు రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది ఉచితంగా సర్టిఫికెట్ ఇవ్వాలి కానీ వీరు సర్టిఫికెట్ ఇవ్వకుండా జాప్యం చేసి దరఖాస్తుదారులు వచ్చే వరకు ఫైల్‌ని ముట్టుకోకుండా జాప్యం చేసి ధరఖాస్తుదారులు రాగానే వీఆర్ఏ, మీసేవా ఆపరేటర్స్‌ని రంగంలోకి దించి మీ సర్టిఫికెట్ తొందరగా కావాలంటే తక్కువలో తక్కువ 5000 రూపాయల వరకు డిమాండ్ చేస్తున్నారు. ఈ పైసలు ఇస్తే అదే రోజు పని పూర్తవుతుంది. లేకపోతే వారాల తరబడి వేచి చూడాల్సిందే. మొన్నటికి మొన్న ఆగస్టు 20వ తేదీన కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులో ఫిర్యాదు చేసిన సంఘటన రెండు రోజులుగా ఆలస్యంలో వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన మాజీ జడ్పీటీసీ ఉప్పు రణధీర్ తన కుమార్తె ఉన్నత చదువుల కోసం కులం సర్టిఫికెట్ కోసం ధరఖాస్తు చేసుకున్నాడు. సర్టిఫికెట్ రావడంతో జాప్యం కావడంతో దరఖాస్తుదారుడైన ఉప్పు రణధీర్ తాహసీల్దార్ కార్యాలయం లో విధులు నిర్వహించే రమేష్‌ను సంప్రదించగా అతను ఈ ఫైల్ ముందుకు జరగాలంటే అధికారికి రూ.5000 ఇస్తేనే పని జరుగుతుందని అనడంతో చేసేది ఏమీ లేక రూ.5000 ముడుపులను వీఆర్ఏ రమేష్‌కు ముట్ట చెప్పగానే ఇలా డబ్బులు అందాయో లేదో సర్టిఫికెట్ అలా చేతిలోకి వచ్చింది. అయితే వీఆర్ఏ రమేష్‌కు, మండలంలోని ఒక ఉన్నత అధికారితో సంబంధాలు ఉండడంతో అతను ఈ దందాను యదేచ్ఛగా నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఈ ఎమ్మార్వో ఆఫీస్‌లో యదేచ్ఛగా తిరుగుతూ ఏ అధికారికి ఎం కావాలో వారికి ఏర్పాటు చేస్తు వారి వద్దకు వచ్చిన ధరఖాస్తుదారులను తన బుట్టలోకి వచేసుకొని ఈ దందా నిర్వహిస్తున్నట్లుగా సమాచారం. తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేయడానికి వచ్చిన జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి బాధితుడు ఉప్పు రణధీర్ ఫిర్యాదు చేయగా స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే తాహసీల్దార్ కు ఈ చర్యలు భాగస్వాములైన ప్రతీ అధికారి, వీఆర్ఏలపై చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ చర్యకు ముఖ్యకారకుడైన వీఆర్ఏ రమేష్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

రేషన్ కార్డుల జారీలో ఆలూరు మండల తాసీల్దార్ అధికారుల చేతివాటం..

రేషన్ కార్డులో పేరు జోడించడం, కొత్త రేషన్ కార్డులు వచ్చే దరఖాస్తుదారులతో మొదటగా మీ సేవా నిర్వాహకులు సైతం వారి చేతివాటం చూపించారు. మీకు రేషన్ కార్డు కావాలా నా అయితే ఆరువేల రూపాయలు ఇవ్వండి వారంలో మీ రేషన్ కార్డు మీ దగ్గర ఉంటుంది. మీకు ఎన్ని ఆస్తులు ఉన్నా నో ప్రాబ్లం మేము చూసుకుంటాం అని వారి వద్ద నుంచి దరఖాస్తులు, డబ్బులు తీసుకుని సంబందిత అధికారికి కొన్ని ముట్ట చెప్పి వారికి రేషన్ కార్డు జారీ చేయిస్తున్నారు. సమాచార హక్కు చట్టం ప్రకారం వివరాలు అడిగిన ఒక దరఖాస్తుదారునికి అరకొరా సమాధానం ఇచ్చి చేతులు దులుపుకున్నట్లు గా సమాచారం కొత్త మండలం, చిన్న మండలంగా ఉన్న ఈ ఆలూరు మండలాన్ని అభివృద్ధి చేయాల్సింది పోయి కోతికి కొబ్బరి చిప్ప దొరికినట్లుగా అనే చందంగా అధికారుల ప్రవర్తన ఉందని ప్రజలు గుసగుసలాడుతున్నారు.

నా ప్రమేయం ఏమి లేదు..
- రమేష్, తహసీల్దార్

ఈ విషయంలో నా ప్రమేయం ఏమి లేదు. నా కింద ఉన్న సబర్డినేట్స్‌తో జరిగిన విషయాలు నా వరకు రాలేవు. ఏది ఏమి జరిగినా ఈ విషయంలో ఎవరు భాగస్వాములైన శాఖాపరమైన చర్యలు తప్పవు. బాధితులు ఎవరు ఉన్నా నేరుగా ఆలూరు మండల తాహసీల్దార్ అయిన నన్ను నేరుగా సంప్రదించగలరు.

సర్కారు బడుల్లో ప్రీ ప్రైమరీ విద్య


షేఖాపూర్ ప్రీ ప్రైమరీ పాఠశాల

మద్నూర్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి మద్నూర్ మండలంలో మూడు ప్రీ ప్రైమరీ పాఠశాలలను ఏర్పాటు చేశారు. గతంలో మద్నూరు మండలం షేఖాపూర్, డోంగ్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేయగా ఈ ఏడాది డోంగ్లి మండలంలోని మాదన్ హిప్పర్గా పాఠశాలలో ప్రీ ప్రైమరీ పాఠశాలను ఏర్పాటు చేశారు. అంగన్‌వాడి కేంద్రాలలో చదువు తర్వాత నాలుగేళ్ల పైబడిన విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రీ ప్రైమరీ విద్య అందించాలని నిర్ణయించింది. శేఖపూర్‌లో 16 మంది విద్యార్థులు, డోంగ్లి మండల ప్రై మరీ పాఠశాలలో 16, మాధన్ హిప్పర్గా 9 విద్యార్థులు ఉన్నారు. వారికి ఆటపాటలు నేర్పించే ప్రీ ప్రైమరీ విద్యను అందించే విధంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తుంది. ప్రైవేట్ రంగంలో పే స్కూళ్లు పుట్టుకొని వచ్చి ప్రీ ప్రైమరీ విద్య పేరిట భారీ ఫీజులు వసూలు చేస్తున్నారు. అలాంటి పాఠశాలలు సర్కారు బడుల్లో లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పేద, మధ్యతరగతి ప్రజల పిల్లలకు ప్రీ ప్రైమరీ విద్య అందించే అవకాశం లేకుండా పోయింది. అందుకుగాను గ్రా మీణ ప్రాంతాలలో ప్రీ ప్రైమరీ విద్యను అందించేందుకు మూడు పాఠశాలలను ఏర్పాటు చేశారు. పిల్లలు పాఠశాలల్లో చేరే వయస్సు వచ్చేవరకు వారిని మానసికంగా పాఠశాలలకు వెళ్లేలా తీర్చిదిద్దాలని భావిస్తుంది. ఈ లక్ష్యంతో ప్రభుత్వం ఉమ్మడి మండలంలోని మూడు గ్రామాల్లో ప్రీ ప్రైమరీ పాఠశాలలను నెలకొల్పినట్లు మండ ల విద్యాశాఖ అధికారి రాములు తెలిపారు.

రూసేగావ్‌లో ప్రీ ప్రైమరీ పాఠశాల ఏర్పాటు చేయాలి

మద్నూర్ మండలంలోని రుసేగావ్ గ్రామంలో ఈ ఏడాది నుంచి ప్రభుత్వ పాఠశాల మూసివేశారు. అందుకుగాను ప్రీ ప్రైమరీ పాఠశాల నెలకొల్పి ఒక ఉపాధ్యాయుడిని మరో ఆయాను నియమించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రమాదకరంగా మారిన కోటగిరి, ఎక్లాస్‌పూర్ రహదారి


ఇటీవల భారీ వర్షాలకు కోతకు గురైన రహదారి

కోటగిరి, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఉమ్మడి మండలంలో రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. పలు గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారులు ప్రమాదకరంగా మారాయి. రోడ్డుపై ఎక్కడికక్కడ పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోటగిరి మండల కేంద్రంలో కోటగిరి నుంచి ఎక్లాస్‌పూర్ వెళ్లే రహదారి ఆసుపత్రి సమీపంలో కోతకు గురైంది. వర్షాల వల్ల వరద ప్రవాహానికి రోడ్డు కోతకు గురి కావడంతో ఈ రహదారిపై ప్రయాణించాలంటే ప్రయాణికులు జంకుతున్నారు. రెండు రోజుల క్రితం పోలీసు వాహనం గుంతలో పడి ఇరుక్కుపోవడంతో వాహనం తీసేందుకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. పోతంగల్ చెక్‌పోస్ట్ నుంచి హన్నా రహదారి సైతం అధ్వానంగా తయారైంది. రోడ్డుపై ఎక్కడికక్కడ గుంతలు ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారులపై రోజు వారిగా వందల సంఖ్యలో వాహనదారులు ప్రయాణిస్తుంటారు. గుంతలకు అష్టకష్టాలు పడి ప్రయాణించడం ఇబ్బందికరంగా మారింది. రాత్రి వేళల్లో ప్రమాదాలకు సైతం గురయ్యే అవకాశాలు ఉన్నాయి. సమస్యను పరిష్కరించాలని పలుమార్లు ఆర్ అండ్ బీ అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని ఆర్ఎస్‌పీ నాయకులు యార్లగడ్డ సాయిబాబా ఆరోపించారు. సమస్యను చెబుదామంటే ఆర్అండ్‌బీ అధికారులు ఫోన్ సైతం ఎత్తడం లేదని తెలిపారు. ఆర్అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యంపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రోడ్లపై గుంతలను పూడ్చి వేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


తిర్మలాపూర్ వద్ద రోడ్డుపై ఏర్పడ్డ గుంత

ఘనంగా తీజ్ పండుగ

నవీపేట, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోస్లీ పంచాయతీ పరిధిలోని మాన్‌సింగ్ తండాలో ఆదివారం సాయంత్రం తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు. బాలికలు, యువతులు, తొమ్మిది రోజుల పాటు ఎంతో నిష్ఠగా పెంచిన గోధుమ మొలకల బుట్టలను తలపై పెట్టుకుని స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంప్రదాయం ప్రకారం పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. అంతకు ముందు స్థానిక జగదాంబ దేవి ఆలయం, సేవాలాల్ మహరాజ్ ఆలయాలలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిషన్ మహరాజ్, గణేష్, అంబదాస్ తదితరులు పాల్గొన్నారు.


కోస్లీ మాన్‌సింగ్ తండాలో తీజ్ పండుగ నిర్వహిస్తున్న దృశ్యం

సిరికొండ: మండలంలోని పలు తండాల్లో గిరిజనులు తమ సాంప్రదాయ బద్ధంగా తీజ్‌పండగాను ఆదివారం ఘనంగా జరపుకున్నారు. మె ట్టుమర్రి తండా, గడ్డమీది తండా, సర్పంచ్ తండా, ముషీర్‌నగర్, గోప్యతండాల్లో గిరిజనులు సంబురంగా తీజ్‌పండగాను జరుపుకున్నారు. ఆదివారం నాడు మండలంలోని పలు తాండాల్లో బతుకమ్మలను నెత్తినెత్తుకుని పాటలు పాడుతూ నిమజ్జనానికి తరలివెల్తుంగా యువకులు కోలాటం ఆడుతూ, పాటలు పాడుతూ డప్పుల చప్పుళ్లతో వెళ్లి సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు.


తీజ్ పండుగ జరుపుకుంటున్న బంజారాలు

మెండోర: మండలంలో నడిమి తండాలో తీజ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొమ్మిది రోజుల పాటు పెళ్లికాని యువతులు కటాక్ష ఉపవాస దీక్షలతో ఉండి తీజ్ వేడుకలో పాల్గొన్నారు. లోక కల్యాణార్థం పాడిపంటలు చల్లగా ఉండాలని, వర్షాలు సంవృద్ధిగా కురవాలని వేడుకున్నారు.


మెట్టుమర్రి తండాలో తీజ్ పండుగలో పాల్గొన్న యువతులు

డొంకేశ్వర్: మండలంలోని దత్తాపూర్ గ్రామంలో బంజారుల సాంప్రదాయ తీజ్ పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. సంప్రదాయం ప్రకారం ప్రత్యేక బుట్టల్లో గోధుమలను వేసి రోజు ఉదయం, సాయంత్రం నీళ్లను పోస్తారు. ఆ బుట్టలను దేవుళ్లుగా భావించి ప్రతీ రోజు ఆటపాటలతో పూజలు చేస్తారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఎన్‌సీసీ కిషన్, గార్డెన్ రాజుకృష్ణుడు, రామకిషన్, రాము, మహేష్, సుదర్శన్, గణేష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు. .

అధ్వానంగా బొగ్గు గుడిసె రహదారి

» నాణ్యత ప్రమాణాలు పాటించని ఇంజనీరింగ్ అధికారులు
» మూణ్నాళ్లకే గుంతలు పడ్డ వైనం
» ఇదీ ఎల్లారెడ్డి - నాందేడ్ ప్రధాన రహదారి

నిజాంసాగర్, అగస్టు 24 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ మండల కేంద్రం నుంచి వరకు ఉన్న నాందేడ్ - ఎల్లారెడ్డి రహదారి అధ్వానంగా మారింది. ఈ రహదారిని రోడ్డు భవనాల శాఖ అధికారులు వీఐపీ, ప్రజాప్రతినిధులు, అధికారులు పర్యటన ఉన్నప్పుడే తాత్కాలికంగా లక్షల రూపాయలు


సొసైటీ గోదాం వద్ద రోడ్డుపై గుంత పడడంతో నిలిచిపోయిన వర్షపు నీరు

వెచ్చించి మరమ్మత్తులు చేస్తారు కానీ ఈ మరమతు పనులు చేపట్టిన కాంట్రాక్టర్ నాణ్యత పరిణామాలు పాటించకుండా రోడ్డు భవనాల శాఖ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరించడంతోనే మున్నాళ్లకే రహదారికి గుంతలు పడ్డ చోట నామమాత్రంగా మరమత్తులు చేసి చేతులు దులుపుకున్నారు. దీనితో నిజాంసాగర్ నుంచి బొగ్గు గుడిసె వరకు ఎక్కడపడితే అక్కడ ఈ రెండు వరుసల బీటీ రోడ్డు ఎక్కడ చూసినా గుంతలమయమై ఈ రహదారి వెంట వీఐపీ ప్రజాప్రతినిధులు జిల్లా వీఐపీ అధికారులు వెళుతున్న చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ఈ రహదారి వెంటనే వెళ్లే వాహనదారులు మండలవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి వెంటనే హైదరాబాద్, బోధన్, బీదర్, మెదక్, జహీరాబాద్, నారాయణఖేడ్, సంగారెడ్డి, నిజామాబాద్ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు అధిక సంఖ్యలో వెళుతూ ఉంటాయి. ఆర్టీసీ బస్సులు నడిపే డ్రైవర్లు ఈ రహదారిపై పడ్డ గుంతలను చూస్తూ నిద్రపోతున్నారు. ప్రైవేట్ వాహన డ్రైవర్లకు రాత్రి వేళలో గుంతలు కనబడకపోవడంతో అదుపుతప్పి వాహనాలు బోల్తాపడుతూనే ఉన్నా రోడ్డు భవనాల శాఖ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తూనే ఉన్నారు. ఈ రహదారిపై హెచ్‌పీ పెట్రోల్ బంకు, సుల్తాన్ నగర్ ఈదుగా సమీపంలో సుల్తాన్ నగర్ బారడు పోచమ్మ గుడి వద్ద నిజాంసాగర్ ప్రాజెక్టు టిన్ రెగ్యులేటర్ ఎల్లారెడ్డి నాందేడ్ రహదారిలో వంతెన సమీపంలో అన్న సాగర్ స్మశాన వాటిక క్రాసింగ్ పెద్దపెద్ద గుంతలు పడి వర్షపు నీరు నిలవడంతో వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు. 2024లో తూతూ మంత్రంగా బొగ్గు గుడిషా వరకు ఈ రహదారి లో పడ్డ గుంతలకు మరమ్మతులు చేసిన మున్నాల కె గుంతల్లో వేసిన బీటీ కొట్టుకుపోయి గుంతలు పడ్డాయి. ఈ రహదారిని పూర్తిస్థాయిన రెన్యువల్ చేయాల్సి ఉన్నప్పటికీ నిధులలేమితో రోడ్డు భవనాల శాఖ పట్టించుకున్న పాపాన పోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏ రహదారి వెంట వీఐపీ ప్రజా ప్రతినిధులు జుక్కల్ నియోజకవర్గం వెళితే ఆగమేఘాలమీద రోడ్డు భవనాల శాఖ అధికారులు ఆదర బాధరగా నాణ్యత లేకుండా గుంతలు పూడ్చేస్తున్నారే తప్ప పూర్తి స్థాయి ఈ రోడ్డుకు మరమ్మతులు చేయాలని ఆలోచన ప్రజా ప్రతినిధులు, అధికారులకు లేకపోవడంతో ప్రజలు విమర్శిస్తూ ఉన్నారు. నాందేడ్ ఎల్లారెడ్డి ప్రధాన రహదారి అయిన ఈ రోడ్డుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసి రెండు వరుసల రహదారిని పునర్నిర్మాణం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


రోడ్డుపై గుంతలు పడటంతో అదుపు తప్పి బోల్తా పడ్డ డీసీఎం వ్యాన్



డ్వాక్రా మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యం

ప్రశ్న: డ్వాక్రా సంఘాల సభ్యులకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పిస్తున్నారా?

జవాబు : జుక్కల్ మండలంలోని వివిధ గ్రామంలో ఏర్పాటు చేసిన డ్వాక్రా సంఘాల మహిళా సభ్యులకు బ్యాంకుల ద్వారా చారన వడ్డీతో రుణాలు ఇప్పిస్తున్నాం.

ప్ర: రుణాలు పొందిన మహిళలు ఏ విధంగా ఉపాధి అవకాశాలు పొందుతున్నారు?

జ: బ్యాంకు నుంచి రుణాలు తీసుకున్న మహిళలు డబ్బులతో పాడి పరిశరమలు వివిధ వ్యాపారాలు నిర్వహించుకుంటూ మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడి అభివృద్ధి వైపు దూసుకెళుతున్నారు.

ప్ర: ఐకేపీ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ నేర్చుకున్న మహిళలు ఉపాధి అవకాశం ఎలా పొందుతున్నారు?

జ: ఐకేపీ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ నేర్చుకున్న మహిళలు సొంతంగా మహిళా టైలరింగ్ షాపులు ఏర్పాటు చేసి బట్టలు కుట్టి ఉపాధి పొందుతున్నారు.

ప్ర: జుక్కల్ మండలంలో దివ్యాంగులను గ్రామ సంఘంలో ఏర్పాటు చేయాలని నిబంధన ఉంది?

జ: జుక్కల్ మండలంలో ప్రతి గ్రామంలో దివ్యాంగులను గుర్తించి డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేస్తాం. అదే విధంగా కిషోర బాలికల బాల బాలికలను సంఘంలో చేర్చుకుని బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించడానికి అవగాహన సమావేశాలు ఏర్పాటు చేస్తాం.

ప్ర: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 60 సంవతసరాల నిండిన మహిళలను డ్వాక్రా గ్రూపులో చేర్పించుకోవాలని ఆదేశాలు ఇచ్చారు?

జ: ఉన్నతాధికారుల ఆదేశాలు పాటించి వివిధ గ్రామాలలో 60 సంవత్సరాలు నిండిన మహిళలను గుర్తించి డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేస్తాం. అదే విధంగా వారికి బ్యాంకు నుంచి రుణాలు ఇప్పిస్తాం.

ప్ర: బ్యాంకు నుంచి శ్రీనిధి రుణాలు ఇప్పిస్తున్నారా?

జ: డ్వాక్రా సంఘాల సభ్యులకు రుణాలు సకాలంలో కట్టిన మహిళలను గుర్తించి శ్రీనిధి రుణాలు ఇప్పిస్తున్నాం.

ప్ర: ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్దిదారులకు శ్రీనిధి ద్వారా లక్ష రూపాయలు రుణమిస్తున్నారా?

జ: డ్వాక్రా మహిళా సభ్యులు ఇందిరమ్మ ఇల్లు కట్టుకుంటే శ్రీ నిధి ద్వారా బ్యాంకు నుంచి లక్ష రూపాయలు రుణం ఇప్పిస్తున్నాం.

● జుక్కల్, ఆంధ్రజ్యోతి

దుర్కి - బీర్కూర్ రోడ్డుకు

మోక్షం కలిగేనా?

- నిధులు మంజూరైనా ముందుకు కదలని పనులు
- అడుగు అడుగుకో గుంత
- ప్రమాదకరంగా మారిన రోడ్డు
- పట్టించుకోని అధికారులు



గుంతలమయంగా మిర్జాపూర్, బీర్కూర్ రోడ్డు

నసురుల్లాబాద్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): నస్రులాబాద్ మండలంలోని దుర్కి, బీర్కూర్ రోడ్డు పరిస్థితి మరి అధ్వానంగా తయారైంది. మండలంలోని మీర్జాపూర్ గ్రామాన్ని ఒక సీసీ రోడ్డు రెండు గ్రామ పంచాయతీలు గాను, రెండు మండలాలు గాను విడదీసింది. ఇందులో భాగంగా ఇంతకాలం ఒకే గ్రామంలో ఉన్న ప్రజలు ఇప్పుడు రెండు మండల కేంద్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. నస్రులాబాద్ బీర్కూర్ మండలాలను కలుపుతూ డబుల్ రోడ్డు ఏర్పాటు చేయాలని 2023 అక్టోబర్ 9న 13 కోట్ల రూపాయలతో శంకుస్థాపన చేశారు. కానీ రోడ్డు పనులు మాత్రం ప్రారంభించ లేదు.

● అడుగు అడుగుకో గుంత.. అదమరిస్తే చింత...!

బీర్కూరు మండలం వీరాపూర్ గ్రామ ప్రజలు నిత్యం బీర్కూరు ప్రయాణించాలంటే అడుగు అడుగుకో గుంత ఉండడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. ఇప్పటికీ తరచూ గ్రామ ప్రజలు ఈ రోడ్డు గుండా ప్రయాణం కొనసాగించాలంటే జంకుతున్నారు. రెండు నెలల క్రితం ఓ వ్యక్తి కుటుంబ సభ్యులతో మహారాష్ట్రకు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో ద్విచక్ర వాహనం పైనుండి పడి మంచాన పడ్డాడు. దీంతో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఉమ్మడి మండలాల ప్రజలు వాపోతున్నారు.

● జిల్లా కేంద్రానికి చేరుకోవాలంటే ఈ దారి దగ్గర

జుక్కల్ నియోజకవర్గ ప్రజలతోపాటు, మహారాష్ట్ర ప్రజలకు సైతం ఈ దారి పూర్తయితే జిల్లా కేంద్రం కామారెడ్డికి వెళ్లడానికి దారి దగ్గరగా అవుతుంది. బీర్కూరు మండలం మంజీరా నదిపై వంతెన నిర్మించడంతో అధిక సంఖ్యలో జుక్కల్ నియోజకవర్గంలోని మద్నూర్, బిచ్కుంద, డోంగ్లీ, జుక్కల్ మండల ప్రజలు ఈ దారి నుంచి జిల్లా కేంద్రానికి వెళ్లడానికి ఆసక్తి కనబరుస్తారు. దుర్కి - బీర్కూర్ రోడ్డు పూర్తి అయితే కామారెడ్డికి వెళ్లాలంటే సుమారు ఎనిమిది కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి దుర్కి - బీర్కూర్ రోడ్డును పూర్తి చేస్తే ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందని ఉమ్మడి మండలాల ప్రజలు, ప్రయాణికులు వాపోతున్నారు.



అధ్వాన్నంగా ఉన్న దుర్కి వీరాపూర్ రోడ్డు

కేంద్రం నిధులను తమ నిధులుగా చెప్పుకోవడం సిగ్గుచేటు



బీర్కూర్‌లో మాట్లాడుతున్న బీజేపీ మండల అధ్యక్షుడు

● బీజేపీ నాయకుల ఫైర్

బీర్కూర్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం తామే నిధులు మంజూరు చేసినట్లు సొంత డబ్బా కొట్టుకోవడం సిగ్గు చేటని బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం బీర్కూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం మాట్లాడుతూ.. ఈనెల 22న రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస ప్రభుత్వం పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం రూ.2200 కోట్ల నిధులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లు మంత్రి సీతక్క ప్రకటించారని తెలిపారు. వాస్తవానికి కేంద్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి కోసం ఎన్ఆర్ఈజీఎస్ ఉపాధి హామీ పథకం ద్వారా రాష్ట్రానికి రూ.2200ల కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం నిధుల వాట 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం నిధుల వాటా 40 శాతం ఉందన్నారు. అయితే ముఖ్యమంత్రి ఈ నిధులు మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే మంజూరు చేసిందని ప్రకటించడం దురదృష్టకరనన్నారు. ఇటీవల రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, కేంద్ర జాతీయ గ్రామీణ అభివృద్ధి సహాయ శాఖా మంత్రి చంద్రశేఖర్‌ను కలిసి గ్రామాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరగా కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. బీర్కూరు మండలంలో గ్రామాల అభివృద్ధి కోసం ఒక కోటి 54 లక్షల 36 వేల నిధులు విడుదల య్యాయని, ఇందు లో కేంద్ర ప్రభుత్వం వాటా రూ.96 లక్షల 30 వేల 660 అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రధాని మోడీ ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీర్కూ ర్ బిజెపి మం డల అధ్యక్షుడు సాయికిరణ్, మండల ప్రధాన కార్యదర్శి యోగేశ్వర్ , మండల ఉపాధ్యక్షులు బసవరాజ్, హన్మం డ్లు, బిజెపి నాయకులు బీరుగొండ, రవి, సాయిబాబా, విట్టల్, రాజు, కార్యకర్తలు ప్రవీణ్, సందీప్, గజేందర్, పాల్గొన్నారు.

రైతన్నకేది ధీమా?

(5వ పేజీ తరువాయి)

బీమాను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

సర్వేలతోనే సరిపెడుతున్నారు

భారీ వర్షాలు, అకాల వర్షాలు, వడగండ్ల వానలు, అతివృష్టి, అనావృష్టితో పంటలు దెబ్బతింటున్న రైతులకు మాత్రం నష్టపరిహారం అందడం లేదు. వడగండ్ల వానలు, భారీ వర్షాలు కురిసిపంట చేన్లలోనే రైతుల పంటలు దెబ్బతినడమే కాకుండా నీట మునిగి కొట్టుకు పోయిన, మొలకలు వచ్చిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఇలాంటి సమయంలో సంబంధిత వ్యవసాయశాఖ క్షేత్రస్థాయిలో సర్వేలు చేసి నష్టాన్ని అంచనా వేస్తున్నారు. పంట నష్టం సర్వేలతోనే అధికారులు సరిపెడుతున్నారు. ఈ నష్టం అంచనా కేవలం కాగితాలకే పరిమితం అవుతున్నాయి. ఆరేళ్లుగా పంట నష్టపరిహారం ప్రభుత్వాలు అందించకపోవడంతో రైతులకు అప్పులే మిగులుతున్నాయి. ప్రస్తుత ప్రభుత్వం భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు పరిహారం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటుంది. నష్టపోయిన పంటలకు ఎకరాన రూ.10 వేల చొప్పున ఇచ్చేందుకు సిద్ధమైనట్లు సంబంధిత శాఖా అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో నష్టపోయిన రైతులకు పరిహారం అందుతుందో లేదో చూడాలి.

ఆరేళ్లలో పంట నష్టం వివరాలు ఇలా

సంవత్సరం	ఎకరాలలో	రైతులు
2020-21	3426	1874
2021-22	2817	1035
2022-23	7798	4143
2023-24	60239	18130
2024-25	560	330
2025-26	2128	910

డెంగి భయం

(5వ పేజీ తరువాయి)

జగమెరిగిన సత్యం. దీంతో ఆయా చోట్ల మురికి పేరుకపోయి దోమల సంతతి పెరిగి ప్రజలు దోమకాటు బారిన పడాల్సి వస్తోంది.



వైద్యశిబిరం నిర్వహించిన దృశ్యం(ఫైల్)

● నిల్వ నీటితోనే..

ఇటీవల కురిసిన వర్షాలకు లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. ఇళ్ల మధ్య నీరు నిల్వ ఉండడంతో పాటు ఇంటిపై ఉన్న ట్యాంకులకు మూతలు లేకపోవడం, పూలకుండీల్లో వర్షపునీరు చేరి రోజుల తరబడి నిల్వ ఉండడం, ఇంటిపై ఉన్న పాత ఖాళీ డబ్బాలు, టైర్లు, ఖాళీ కొబ్బరి బోండాలు దోమలకు నిలయంగా మారుతున్నాయి. గతంలో ప్రాజెక్టులు, చెరువులు ఉన్న ప్రాంతాల్లోనే డెంగీ కేసులు నమోదవుతున్నాయని ప్రచారం జరిగినప్పటికీ ప్రస్తుతం జిల్లాలోని ఆయా మండలాల్లో అధిక సంఖ్యలోనే డెంగీ కేసులు నమోదవుతున్నాయి. నీటి నిల్వలు లేకుండా చూడడంలో పరిసర ప్రాంత ప్రజలు గాని, మున్సిపల్, గ్రామ పంచాయతీల సిబ్బంది దృష్టి సారించకపోవడంతో దోమలకు ఆవాసాలు ఏర్పడి వాటి సంతతి పెంచుకుంటుపోతున్నాయి. వారంలో ఒక్కరోజు డ్రైడేగా నిర్వహిస్తూ తూతూ మంత్రంగా నీటిని తీసేస్తున్నారే తప్ప తమ చుట్టు పక్కల ప్రాంతాల్లో పెద్ద ఎత్తున నీటి కుంటల్లో నీరు నిల్వ ఉన్న సంగతి మాత్రం విస్మరిస్తున్నారు.

మారథన్‌లో పాల్గొన్న కామారెడ్డి వాసులు

కామారెడ్డిటౌన్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని ఎన్ఎండీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన హాఫ్‌మారథాన్‌లో కామారెడ్డివాసులు పాల్గొని మెడల్స్ సాధించారు.కామారెడ్డికి చెందిన కానిస్టేబుళ్లు రంజిత్‌గౌడ్, ప్రవీణ్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకుడు గెరిగంటి లక్ష్మీనారాయణ, సుదం అశోక్‌లు పాల్గొన్నారు. నెక్లెస్‌రోడ్డులోని పిపుల్స్‌ప్లాజా నుంచి ప్రారంభమై గచ్చిబౌలి స్టేడియం లోపల వరకు 21 కి.మీల రన్నింగ్ నిర్వహించినట్లు వారు తెలిపారు. ప్రతి ఆదివారం కామారెడ్డి ఇందిరాగాంధీ స్టేడియం నుంచి రాజంపేట వరకు 21 కి.మీల వరకు రన్నింగ్ ప్రాక్టీస్ చేస్తు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇప్పటికే రంగనాయక్‌సాగర్,గచ్చిబౌలిలో పలురన్నింగ్ కార్యక్రమాల్లో మెడల్స్ సాధించారు.

నానో యూరియా అందుబాటులో ఉంది

● విండో చైర్మన్ నరసింహారెడ్డి

నిజాంసాగర్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అచ్చంపేటలో ద్రువ రూ పంలో గల నానో యూరియా అందుబా టులో ఉందని రెండో చైర్మన్ నరసింహ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ..సొసైటీ నానో యూరియా అందుబాటులో ఉం దని ఎకరాకు ఒకటిన్నార లీటర్ నానో యూరియా సరిపోతుందన్నారు. లీటర్ల రూ. 220 ఉందని తెలిపారు. రైతులు సొసైటీ సిబ్బందిని సంప్రదించాలని ఆయన కోరారు.

బాంసెఫ్ 12వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

● బీవీఎం రాష్ట్ర కన్వీనర్ భూంపల్లి రవితేజ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర కన్వీనర్

తాడ్వాయి, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): 31న కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరగనున్న బాంసెఫ్, రాష్ట్రీయ మూల్ నివాసి సంఘ్ 12వ రాష్ట్ర మహాసభలకు తెలంగాణ నలుమూలల నుండి విద్యార్థిని విద్యార్థులు యువకులు నిరుద్యోగులు మేధావులు తరలి రావాలిని భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర కన్వీనర్ భూంపల్లి రవితేజ అన్నారు. తాడ్వాయి మండల కేంద్రంలో బాంసెఫ్ రాష్ట్ర మహసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో భారత్ ముక్తి మోర్చ కన్వీనర్ గడ్డం రవి, బిఎంఎం లింగం, బివిఎం తాడ్వాయి మండల కన్వీనర్ రోహిత్, నర్సింలు, రోహిత్, అరుణ్, శ్రీధర్, స్వామి, నవీన్, సందీప్, భరత్ సవీన్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ ప్రయోజనం కోసమే సీఎం కొత్త హామీలు



సమావేశంలో మాట్లాడుతున్న సురేష్

కామారెడ్డిటౌన్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి):రాజకీయ ప్రయోజనం కోసమే సీఎం రేవంత్‌రెడ్డి విద్యారంగంలో కొత్తహామీలు ఇస్తున్నారని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సురేష్ విమర్శించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫీజుల నియంత్రణచట్టం లేకపోవడం వలన ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో లక్షల రూపాయలు వసూలుచేస్తున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్దంగా పాఠశాలలు, కళాశాలలు నడిపిస్తు ఫీజుల దోపిడీ చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక వసతులు లేక టీచర్ పోస్టులు ఖాళీల కారణంగా విద్యావ్యవస్థ కుంటుపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఈనెల 25 నుంచి 30 వరకు తెలంగాణ విద్యార్థి పోరు (జాత)యాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు శ్రీకాంత్,మిథున్, నరేష్‌సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఒకరి అదృశ్యం

మాచారెడ్డి, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): మాచారెడ్డిలో సెంట్రింగ్ పనికోసం వచ్చిన వ్యక్తి అదృశ్యమైనట్లు మాచారెడ్డి ఎస్సై అనీల్‌కుమార్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ హైదరాబాద్‌లోని నేరెడిమెట్‌కు చెందిన సోన్‌కామెల అనీల్‌ప్రసాద్ మాచారెడ్డికి 15రోజుల క్రితం సెంట్రింగ్ పనికోసం వచ్చి ఈ నెల 6నకూలీ డబ్బులు తీసుకుని ఇంటికి వెళ్లడానికి మాచారెడ్డి చౌరస్తా వద్ద బస్సు ఎక్కాడు. కానీ ఇప్పటివరకు ఇంటికి రాకపోవడంతో బంధువులు, తెలిసినవారి వద్ద కుటుంబ సభ్యులు వెతికిన ఫలితం లేకపోవడంతో భార్య సుశీల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

మాజీ సైనికుల కార్యాలయానికి స్థలం కేటాయించాలి




సమావేశంలో మాజీ సైనికులు

భిక్కనూరు, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లాకేంద్రంలో మాజీ సైనికుల కార్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వం స్థలాన్ని కేటాయించాలని జిల్లా మాజీ సైనికుల అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఆదివారం భిక్కనూరు మండలకేంద్రంలో జిల్లాలోని మాజీ సైనికులు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాకేంద్రంలో క్యాంటీన్ సౌకర్యం కల్పించడంతో పాటుగా ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని మాజీ సైనికులు దాదాపు 50మంది పాల్గొన్నారు.

మృత దేహం వెలికతీత..

నిజాంసాగర్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ ప్రాజెక్టులో శనివారం సాయంత్రం ఆత్మహత్యకు పాల్పడ్డ గైని పండరి మృత దేహాన్ని ఆదివారం పోలీసులు వెలికి తీశారు. తండ్రి హనుమాన్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడకు తరలించినట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. గైని పండరి ఆత్మహత్యకు గల కారణాలు కుటుంబ సభ్యులు తెలుపలేకపోవడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.



పండరి మృతదేహం

దోమకొండలో హిందూ కార్యకర్తల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న కార్యకర్తలు

దోమకొండ, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): దోమకొండ మండలకేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో ఆదివారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ దోమకొండ ఖండ ఆధ్వర్యంలో శతాబ్ది సందర్భంగా హిందూ కార్యకర్తల సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఖండ కార్యవాహ కదిరే మోహన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి మండలంలో శతాబ్ది ఉత్సవ సందర్భంగా ర్యాలీలు, ఉత్సవాలను నిర్వహించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ఆయా మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

అడ్డగోలుగా మొరం తవ్వకాలు

● మూడు టిప్పర్లు, ఒక జేసీబీ సీజ్ చేసిన పోలీసులు



బీర్కూర్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండలంలోని గ్రామాల్లో అర్ధరాత్రి వేళలో అడ్డగోలుగా మొరం తవ్వకాలను టిప్పర్ ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. సంబందిత అధికారులు ఎవరూ స్థానికంగా ఉండకపోవడం యథేచ్ఛగా దందాను కొనసాగిస్తున్నారు.బీర్కూర్ గ్రామ సమీపంలోని ఎల్లమ్మ గుట్ట పై అక్రమార్కులు కన్ను వేశారు. శనివారం అర్ధరాత్రి జెసిబి, టిప్పర్‌లను గుట్ట వద్దకు తీసుకుపోయి తవ్వకాలు చేపట్టారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఆదివారం తెల్లవారు జామున తవ్వకాలు చేపట్టే ప్రదేశానికి చేరుకుని మూడు టిపర్‌లు , ఒక జేసీబీని సిజ్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు కేసులు నమోదు చేసి రెవెన్యూ, మైనింగ్ శాఖలకు రిపోర్ట్‌చేసినట్లు పోలీసులు తెలిపారు.

పోలీసు భవనాల కూల్చివేత



శిథిలావస్థలో ఉన్న పోలీస్ సిబ్బంది క్వార్టర్లను తొలగిస్తున్న దృశ్యం

నాగిరెడ్డిపేట, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో శిథిలావస్థలో ఉన్న పోలీసు సిబ్బంది క్వాటర్‌లను పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం కూల్చివేస్తున్నారు. సుమారు 30 ఏళ్ల క్రితం పోలీస్ స్టేషన్‌తో పాటు పోలీసు సిబ్బంది ఉండటానికి నివాసపు క్వాటర్‌లను ప్రభుత్వం నిర్మించింది. ప్రస్తుతం ఈ క్వాటర్‌లో సిబ్బంది ఉండేందుకు వీలు లేకుండా పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో పోలీసు సిబ్బంది ఈ క్వాటర్స్‌లో నివాసం ఉండటం లేదు. దీంతో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు ఇటాచీ ద్వారా తొలగిస్తున్నారు.

విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలి



సమావేశంలో పాల్గొన్న తల్లిదండ్రులు

భిక్కనూరు, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల చదువు, క్రీడల విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు తమతో సహకరించాలని భిక్కనూరు బీసీ హాస్టల్ వార్డెన్ సునీత అన్నారు. ఆదివారం హాస్టల్‌లో పేరెంట్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డెన్ మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షల సమయం ఉన్నందున విద్యార్థులు చదువుకునే వాతావరణం వారికి కల్పించాలన్నారు. వచ్చే నెలలో దసరా సెలవులు ఉన్నందున్న ఏదైనా అత్యవసర పరిస్థితి ఉంటే తప్పా గణేష్ నవరాత్రుల పేరిట పిల్లలను ఇంటికి తీసుకెళ్లవద్దని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జిల్లా వాలీబాల్ అసోసియేషన్

నూతన కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

సదాశివనగర్, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు రాష్ట్ర వాలీబాల్ అసోసియేట్ డైరెక్టర్ మైలారం శ్రీనివాస్ ఆదివారం తెలిపారు. నూతన అధ్యక్షుడిగా జె.రవీందర్, కార్యదర్శిగా పి.బాలయ్య, కోశాధికారిగా కె.సురేందర్, ఉపాధ్యక్షులుగా అమృత దత్తాద్రి, అనంతరావు, స్వామి, సహాయ కార్యదర్శులుగా ఈశ్వర్ కుమార్, ప్రదీప్ దేశ్‌పాండే, నరేష్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ప్రభు లింగం, రవీందర్‌గౌడ్, మణికంఠ పాటిల్, బాబాగౌడ్, పండరిగౌడ్, ప్రియాంకను ఎన్నుకున్నట్టు తెలిపారు.

మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ

పిట్లం ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): పిట్లం శ్మశాన వాటిక వద్ద మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలి వారం రోజులు అవుతుంది. అయినా సంబంధిత అధికారులు మరమత్తులు చెయకపోవడంతో నీరు రోడ్ల మీదకు చేరి ప్రయాణికులకు ఇబ్బంది కరంగా మారింది.దీంతో స్థానికులు తక్షణమే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

వంతెన రోడ్డుకు మరమ్మతులు



కంబాపూర్ రోడ్డుకు మరమ్మతులు

పిట్లం ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షానికి కొట్టుకు పోయిన కంబాపూర్-గొద్మెగాం వంతెన రోడ్డుకు ఆదివారం మొరం పోసి మరమత్తులు చేశామని కంబాపూర్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ దెశాయ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ జుక్కల్ ఎమ్మెల్యే తోటలక్ష్మీకాంతారావ్ ఆదేశాలతో కంబాపూర్-గొద్మెగాం వంతెన రోడ్డుకు మరమత్తు పనులు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజు పటేల్, విఠలరెడ్డి హన్మంత్‌పటేల్, తదితరులు ఉన్నారు.

మార్షల్‌ఆర్ట్‌లో జిల్లావాసుల ప్రతిభ



పతకాలు సాధించిన చిన్నారులు

కామారెడ్డిటౌన్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని యూసఫ్‌గూడలో కోట్లవి జయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో నిర్వహించిన కరాటే, కుంగ్‌ఫూ, థైక్వాండో మా ర్షల్ ఆర్ట్స్ చాంపియన్‌షిప్‌లో జిల్లావాసులు ఉత్త మ ప్రతిభకనబరిచారని మాస్టర్ సూర్య తెలిపారు. మొత్తం 12 బంగారుపతకాలు, 3వెండిపతకాలు, 1 రజిత పతకాన్ని చిన్నారులుసాధించారని తెలిపారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా రాము పటేల్ ఎన్నిక

కామారెడ్డిటౌన్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి):తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా నూతన అధ్యక్షుడిగా పెద్దపోతన్న గారి రాముపటేల్‌ను ఎన్నుకున్నారు. ఉపాధ్యాక్షులుగా దేవేందర్,రాజు,ప్రధాన కార్యదర్శిగా పండు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాస్‌లతో కూడిన కార్యవర్గం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్‌ల బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదించి రాజ్యాంగంలోని 9 వ షెడ్యుల్‌లో చేర్చాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

సినిమా గైడ్

కామారెడ్డి

ప్రియ 70- వార్-2

ప్రియ 35- మహావతర్ నరసింహ

దర్శన్-పరదా,బన్ బటర్ జామ్

బాన్సువాడ

మహేశ్వరి	వార్ 2
వెంకటేశ్వర	కూలీ

చికెన్ ధరలు

రకం	సుగుణ	వెన్‌కాబ్
లైవ్	రూ.140	రూ.150
స్కిన్	రూ.160	రూ.170
స్కిన్‌లెస్	రూ. 200	రూ.210